


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 354 వెల : 4 ఆదివారం 01 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



●రైతుల కష్టాలు ఏంటో నాకు తెలుసు ●పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ●పాలమూరు జిల్లాలో రైతు పండుగ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

# పాలమూరు గడ్డ రైతుల వేదిక

**మహబూబ్‌నగర్, నవంబర్ 30:** దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. దొరల గడీలను కూల్చి వేసి రాష్ట్రంలో మార్పు రావాలని 2023 నవంబర్ 30న ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. **నాకు ఈ అవకాశం వస్తుందని ఏనాడు అనుకోలేదు...** తాను వనపర్తిలో చదువుతున్నప్పుడు ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నానని చెప్పారు. అయితే ఈ అవకాశం తనకు వస్తుందని అనుకోలేదు అని అన్నారు. సరిగ్గా 70 ఏళ్ల తర్వాత బూర్గుల రామకృష్ణారావు తర్వాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లిని వదిలి తెలంగాణ సీఎం అయ్యాడు అని రేవవత్ రెడ్డి అన్నారు. **కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి..** పదేళ్లలో రైతులకు బీఆర్ఎస్ ఏం చేసిందో మాకంటే మీకే బాగా తెలుసని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేసుకుంటే ఉరే అని కేసీఆర్ అన్నారని కానీ మా ప్రభుత్వంలో వరి పండిస్తే రూ.500 బోనస్ ఇస్తున్నామని.. ఇది చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టారని.. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు

వివరాలు 2లో

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



**హైదరాబాద్,నవంబర్ 30 :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితుల య్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది.

వివరాలు 2లో

### ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన

## ప్రియాంకా గాంధీ

●ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తిరువనంతాపురం,నవంబర్ 30:** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగు పెట్టా రు. రెండు రోజుల క్రితం ఎంపీగా

వివరాలు 2లో

### విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు

## గురుకుల బాట

●గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు ●నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్




**హైదరాబాద్, నవంబర్ 30:** గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన

వివరాలు 2లో





## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

●హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్ ●చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్‌రోజుకు 100పైగా కేసులు నమోదు ●న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

### అంతరిక్ష రంగంలోనూ

## స్టార్టప్‌లదే జోరు

●భారత్ గణనీయమైన పురోగతి
●431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం
●ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 30 :** భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను

వివరాలు 2లో

### అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని

## ద్రవంతో దాడి

పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు




### 317 జీవోపై ప్రభుత్వం

## కీలక నిర్ణయం



**హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యా భర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసం ఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచు వల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్

వివరాలు 2లో

### మెట్రో ప్రయాణికులకు

## భారీ శుభవార్త

●శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..
●నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 20 వరకు దరఖాస్తులు స్వీకరిం చింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లీష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

**- శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..**

**- నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు**

**హైదరాబాద్, నవంబర్ 30:** హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

# పాలమూరు గడ్డ రైతుల వేదిక

(మొదటి పేజీ తరువాయి)

వారు కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్క నీరు రాలేదు అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాయి.కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. ఏడాది లోపే 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. **బీఆర్ఎస్ అభివృద్ధిని అడ్డుకుంటుంది..** పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఆరోపించారు. గతంలో ఎంపీగా ఉండి కెసిఆర్ మహబూబ్నగర్ జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లేనన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగ్గచర్ల రైతులకు సూచించారు.జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో భూసేకరణ చేయకుంటే నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా అని అన్నారు. అప్పుడు కూడా ఇలాగే అడ్డుకొని అధికారులను కొడితే పరిస్థితి ఏంటో ఒకసారి ఊహించుకోండి అని తెలిపారు. **బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి..** బీఆర్ఎస్ నమ్మితే నష్టపోయేది మనమే వారి మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు అని చెప్పారు. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాం. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు.ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుందని అన్నారు. పాలమూరు ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ఈ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

- **హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్**
- **చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్**
- **రోజుకు 100పైగా కేసులు నమోదు**
- **న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు**



**హైదరాబాద్, నవంబర్ 30:** గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది. దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి.

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

(మొదటి పేజీ తరువాయి)

కైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ US డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్-ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా ISRO, ప్రైవేట్-రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

- **పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి**
- **నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్, నవంబర్ 30:** దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది. ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం.

# మెస్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం






హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం లోని కామన్ మెస్ ని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య గార్లతో కలిసి మెస్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మెస్ స్థితిగతులను అడిగి తెలుసుకున్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు

## ఎస్సారెస్పీ కెనాల్ ఆక్రమణ పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దానిపై విచారణ పేరుతో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

### ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్




**వర్ధన్నపేట, నవంబర్ 30 (న్యూస్ 9):-** ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని పర్వతగిరి మండలంలో ప్రజలు కొండెక్కికూస్తుంటే, కొంత మంది వివిధ శాఖల అధికారులు అక్రమానికి కొమ్ముకాసినందుకు తీసుకున్న ముడుపులు తిరిగి ఇవ్వలేము, పూడ్చిన కెనాల్ను తిరిగి తీయలేమనే విధంగా కబ్జాదారులకు అధికారులు కొమ్ము కాస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విమర్శించారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దానిపై అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఒక కల్లెడ గ్రామంలోనే దాదాపు రెండు ఎకరాలకు పైగా ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ భూమిని కబ్జాతో దండిగా సంపాదిస్తున్న భూ.. బకాసూరులు అని మండల ప్రజలు చోటా మోటా రాజకీయ నాయకులు హోటల్స్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో గుసగుసలాడుతున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్దగల ఆర్ అండ్ బి రోడ్డు నుండి, విశ్వభారతి పాఠశాల వద్ద గల ఆర్%డ%బి రోడ్డు దాటుకుంటు కల్లెడ గ్రామ ఊర చెరువు వరకు వెళ్లిన ఎస్సారెస్పీ కెనాల్ స్థలంలో ఇండ్ల నిర్మాణం, ప్రహరి గోడలు నిర్మాణం, కాలువను పూడ్చి ప్లాట్లు చేయడం ద్వారా ఎస్సారెస్పీ కెనాల్ భూములను ఆక్రమానికి గురి చేశారని, దీనిపై ఎన్ని ఫిర్యాదులు, ఆరోపణలు, ఆందోళనలు చేసినా సంబంధిత యంత్రాంగం చెవి మీద పేను పారని విధంగా ఉందని విమర్శించారు. ఇటీవల డిఎల్పిఓ తోపాటు స్థానిక తహసిల్దార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగిన విషయం తెలిసినదే. కానీ ఇంతవరకు దానిపై జిల్లా అధికారులు స్పందించనందున, ఎస్సారెస్పీ అధికారులు హైడ్రా తరహాలో అక్రమదారులకు, అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, మార్కింగ్ చేసి, ఆక్రమించుకున్న భూములలో ఉన్న ప్లాట్ల రాళ్లను, అక్రమ నిర్మాణాలను తొలగించి ఎస్సారెస్పీ భూములను కాపాడాలని ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నప్పుడే నాటి జిల్లా కలెక్టర్లు అప్పుడప్పుడు మండల కేంద్రానికి వచ్చి వెళ్లేవారని కానీ అదే జిల్లా నేడు ఆరు జిల్లాలుగా విభజించడం జరిగిందని, కానీ జిల్లా కలెక్టర్లు మాత్రం మండలానికి రావడం మాత్రం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఎస్సారెస్పీ ఆక్రమణపై ఫిర్యాదు చేసిన దానిపై తక్షణమే స్పందించి పూడ్చిన ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ను తీయించి, కెనాల్ ను పూడ్చిన వారిపై కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కులగణన డాటా ఎంట్రీని పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో గూడురు రాంరెడ్డి



వర్ధన్నపేట, నవంబర్ 30 (న్యూస్ 9):- పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కులగణన డాటా ఎంట్రీని పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో గూడురు రాంరెడ్డి డాటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించి ఆపరేటర్ లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో డాటా ఎంట్రీని పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ప్రతి ఒక్క ఆపరేటర్ రోజుకు ఖచ్చితంగా 50 నుండి 60 ఫామ్ లు డాటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఉదయం మరియు సాయంత్రం రెండు షిఫ్ట్ లలో డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు. రేపటి లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో గూడురు రాంరెడ్డి,జిల్లా ప్రణాళిక అధికారి గోవిందరాజన్ , ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ , ఎం పి ఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్ ని అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట, నవంబర్ 30 (న్యూస్ 9):- హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి బొక్కలగూడెం గ్రామానికి చెందిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తల్లి కుల్ల అరుణ ఆరోగ్య అవసరాల కోసం 1 లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్ ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు
ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, భీమానాయక్, కొండేటి బాలకృష్ణ, మరుపట్ల సాయికుమార్ ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజాబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అభినందించిన మండల విద్యాశాఖాధికారి జి.లింగా రెడ్డి



వర్ధన్నపేట,నవంబర్ 30 (న్యూస్ 9):- నర్సంపేట లోని శివాని పబ్లిక్ స్కూలు నందు ముగిసిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ మరియు సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ లో పర్వతగిరి మండలం రోళ్లకల్ పాఠశాల కు చెందిన మద్ది శివాని రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి జి.లింగా రెడ్డి, పర్వతగిరి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ లు విద్యార్థిని ని అభినందించారు. త్వరలో కామారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ పోటీలలో చక్కని ప్రదర్శన చూపి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆశీర్వదించారు. పాకెట్ సైజ్ ఫోల్డబుల్ జాకెట్ ఫర్ ఫీడింగ్ మదర్ అనే ప్రాజెక్టుతో రాష్ట్ర స్థాయికి ఎన్నికైన శివాని 2023-24 విద్యా సంవత్సరం లో ప్రాథమికోన్నత పాఠశాల, రోళ్లకల్ నందు 7వ తరగతిలో జిల్లా స్థాయికి ఎంపిక కాబడినది. ఈ ప్రాజెక్ట్ కు రోళ్లకల్ పాఠశాల స్థానోపాధ్యాయులు వి. సురేష్ బాబు గైడ్ టీచర్ గా వ్యవహరించారు. రద్దీ ప్రాంతాలలో పాలిచ్చే తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వలేక పడుతున్న ఇబ్బందులను చూసి ఈ ప్రాజెక్టు ను రూపొందించిన విద్యార్థిని ని పలువురు ప్రశంసించారు. ప్రస్తుతం శివాని కస్తూరిబా గాంధీ బాలికా పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది.

## మహబూబ్ నగర్ రైతు పండుగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

### జెండా ఊపి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట,నవంబర్30 (న్యూస్ 9):-** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకు వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రం నుండి మహబూబ్ నగర్ బహిరంగ సభకు తరలి వెళ్తున్న వాహనాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోములో వెలుగులు నిండాయని అన్నారు.అదేవిధంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వగా త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్య్రాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్,జిల్లా నాయకులు నాంపల్లి రవి,మండల మహిళా నాయకురాలు తీగల సునీత,ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,ఎస్సీ విభాగం మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి..... అదనపు కలెక్టర్ డి.వేణు

### పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్

**మంథని/పెద్దపల్లి,చేరాలరవీందర్ నవంబర్ -30 ( న్యూస్ 9):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని శనివారం విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ....కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే



కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనను గాలికొదిలేసిన ప్రభుత్వం...

### పేద బిడ్డలు చదువుకునే పాఠశాలలను బలోపేతం చేయాలి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని / పెద్దపల్లి చేరాలరవీందర్, న వంబర్ -30 ( న్యూస్ 9):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు.





బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో కొన్ని సమస్యలు పరిష్కారం అయినా మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక విద్యార్థి అస్వస్థతకు గురై ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం పరిపాలనను మరిచి ప్రతిపక్షాలపై దాడులకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో ఏదైనా ఒక విధానం చెప్పడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, మోడల్ స్కూల్‌లలో విద్యార్థులను చేర్పించుకు రికమండేషన్‌లు ఉండేవని, కానీ ఈనాడు రేవంత్ సర్కార్‌లో గురుకులాలు, మోడల్ స్కూల్‌పై నమ్మకం సన్నగిల్లుతోందని, గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులకు వెళ్లిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,మోడల్ స్కూల్‌లో అన్ని వసతులు కల్పించి బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం మోడల్ స్కూల్‌లో వంట గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన పేదింటి విద్యార్థులు చదువుకునే గురుకులాలు, మోడల్ స్కూల్ బలోపేతం చేయాలని, మంచి వాతావరణం, నాణ్యమైన భోజనం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## నూతన కానిస్టేబుల్ లకు నియామక ఉత్తర్వులు అందజేత పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీయస్ ఐజీ...

**నూతన పోలీసులకు దిశానిర్దేశం... వృత్తిపరమైన జీవితం లో ఉన్నత స్థాయికి చేరాలి...**
**నీతి నిజాయతీలతో విధులను నిర్వర్తించాలి....స్టేషన్ కు వచ్చిన బాధితులకు భరోసా ఇవ్వాలి....**



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, నవంబర్ -30 (న్యూస్ 9):** పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదుర్కోయే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా





విధి నిర్వహణ ఉండాలని సూచించారు.రామగుండము పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ:శా%. రామగుండము పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మందిలో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మూడ్ కానిస్టేబుళ్లు, 37 మంది ఆర్మూడ్ మహిళా కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు కమీషనరేట్ కు రావడం జరిగిందని ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలు దిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పోరాలుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్ధత తో పనిచేసి పోలీస్ వృత్తకు కృషి చేయాలని, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర , ఎఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీపాద కాలనీ లో పోలీసులు కార్టన్ సెర్చ్....

## మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ : బి రాజు





**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్, నవంబర్ -30( న్యూస్ 9):**
మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీలో పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ ఐజీ, పెద్దపెల్లి డిసిపి డాక్టర్ చేతన ఐపీఎస్, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ఆదేశాలతో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బీ రాజు, మంథని ఎస్సై డి రమేష్, రామగిరి ఎస్సై చంద్ర కుమార్, ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బందితో కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది .గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేయడం జరిగింది. గ్రామంలోని యువత గంజాయి మరియు మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చెప్పడం జరిగింది . గంజాయి మరియు మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని చెప్పడం జరిగింది. గ్రామంలోని యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి గొడవలలో తలదూర్చకూడదని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వివిధ గవర్నమెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చినందున చదువుకున్న యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించడం జరిగింది.మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని చెప్పడం జరిగింది.అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించడం జరిగింది.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని,గ్రామంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన అట్టి వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును అని,మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించడం జరిగింది కాలనీలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడిన, మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించడం జరిగింది.

# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం






**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, నవంబర్ -30 ( న్యూస్ 9 ):**
ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం డిశంబర్ 01, ని పురస్కరించుకొని ఆదివారం సెలవు అయినందున శనివారం రామగుండం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వారు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్" అనగా ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారి హక్కులను కాపాడుతూ వారి ద్వారా వ్యాది ఇతరులకు సోకకుండా చూద్దాం. వ్యాధి సోకిన వారు మరియు హెచ్. ఐ.వి. సోకే అవకాశం ఉన్న ఇతర దుర్బలుల హక్కులను కాపాడినపుడు వారు సరికాని సంపాదన మార్గాలకు పోకుండా ఉంటారు, తద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ (హెచ్ ఐ వి/ఎయిడ్స్), స్కౌట్ వాలంటీర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాన రత్న గాన కోకిల అవార్డులకు ఎంపిక



**మంథని, చేరాలరవీందర్, నవంబర్ -30 ( న్యూస్ 9 ):** మంథని పట్టణంలోని సర్వ చిన్నబాపు, వనమలై అరుణ దేవి లను గాన రత్న, గాన కోకిల బిరుదులతో అవార్డు ప్రధానం చేసేందుకు ఎంపిక చేసినట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి పేర్కొన్నారు.శనివారం మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఘంటసాల 103వ వర్థంతి సందర్భంగా మంథని పట్టణంలోని ప్రముఖ గాయకులు సర్వ చిన్నబాపు, వనమలై అరుణ దేవి లకు గాన రత్న, గాన కోకిల బిరుదులను ఇస్తూ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు మాచిడి రవితేజ గౌడ్, జవహర్ కుమారి దంపతులు ఘంటసాల జయంతి అవార్డుల పురస్కారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణలు పాల్గొన్నారు.

# ఉప్పట్ల సతీష్ పార్థివా దేహానికి నివాళులర్పించిన శ్రీను బాబు

## సతీష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు - శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు




**మంథని, చేరాలరవీందర్, నవంబర్ -30( న్యూస్ 9):**
మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంథని మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు శ్రీరంభట్ల సతీష్ కుమార్ మృతదేహానికి శనివారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధ కలిగించిందని, సతీష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. సతీష్ అందరితో కలుపుకోరుగా ఉండేవారని పార్టీలో చురుకుగా పనిచేసే నాయకుడని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సతీష్ సోదరులు హరీష్,శ్రీనివాస్ లను , మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సంతోష వారి కుటుంబ సభ్యులను శీను బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శీను బాబు వెంట పార్టీ నాయకులు శశిభూషణ్ కాచే, పెంటరి రాజు, మాచిడి రాము, అజీమ్ ఖాన్, సదానందం తదితరులు ఉన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల భ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం



**మంథని, చేరాలరవీందర్, నవంబర్ -30 (న్యూస్ 9):**పెద్దపల్లి జిల్లా, మంథని మండలంలోని మండల వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు భోజన విరామ సమయంలో తమను రెగ్యులర్ చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13.09.2023 నాడు హనుమకొండ సమగ్ర శిక్ష దీక్ష శిబిరంలో ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో రెగ్యులర్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రెగ్యులర్ చేసేంతవరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ నిరసన కార్యక్రమంలో సిఆర్పిల జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మల్లన్న, మండల జేఏసీ అధ్యక్షురాలు కొత్త వడ్ల సుప్రజ , ఐఈఆర్పి లు శ్రీనివాస్, సౌజన్య, సిఆర్పి లు రాధిక, స్వప్న, సి సి ఓ శ్రీనివాస్, పిటిఐలు వీరేశం, ధనుంజయ్, కృష్ణ, చంద్రమౌళి, ఓదెలు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జరిగిన తప్పులను సవరించాలి

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి:పోతరవేని క్రాంతి కుమారు



**మంథని, చేరాలరవీందర్, నవంబర్ -39 (న్యూస్ 9):** సకలజనులహితం ప్రగతిపథం ప్రజా ప్రభుత్వం పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా సకల జనుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సామజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించిన తదుపరి చాలా మంది ప్రజలు ఏవైతే అర్హత ఉండి ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్జీ చేసుకుని ఉన్నారో, డాటా ఎంట్రీలో జరిగిన తప్పిదాల మూలంగా మరియు సిబ్బంది చేసిన తప్పుల మూలంగా ఎంతో మంది నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అనర్హులని ఆయా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సిబ్బంది చెబుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలంటే త్వరితగతిన ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన వెబ్ సైట్ ని పునరుద్ధరించి ఎడిట్ ఆప్షన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు తగిన రీతిలో ఆలోచన చేసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాము.బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్.

# గత మూడు దశాబ్దాలుగా విద్య ఆవశ్యకతకు పెద్ద పీట వేస్తున్న మహనీయుడు గోటేటి.సుబ్రహ్మణ్యేశ్వరరావు



విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్) ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజక వర్గంలోని విస్సన్నపేట మండలం నర్సాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడవటానికి ఇబ్బందికరంగా ఉన్నదనీ తెలుసుకొని విద్యార్థుల సౌకర్యార్థం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రావెల్ తో రహదారి సౌకర్యవంతంగా ఏర్పాటు చేసారు,అందుకు పాఠశాల చిన్నారులు,అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లి దండ్రులు,గ్రామస్తులు ముక్త కంఠంతో గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలియచేసారు. నర్సాపురం గ్రామంలో తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గురుకుల పాఠశాలలో సభా సమావేశాలకు వేదికను తన సొంత ఖర్చులతో మూడు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసారు,ఇలా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండటంతో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్నారని స్థానికులు చెబుతున్నారు.

# మిట్టగూడెం అనే కుగ్రామం నుండి పీహెచ్డీ లో డాక్టరేట్ సాధించిన ఘనత పోడేటి రవీంద్ర కు దక్కింది



విసన్నపేట :నవంబర్ 30, న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామపంచాయతీ శివారు మిట్టగూడెం గ్రామానికి చెందిన పోడేటి అప్పారావు ద్రౌపది గార్ల కుమారుడు పొడేటి రవీంద్ర పీహెచ్డీ లో డాక్టరేట్ సాధించటం జరిగింది, వివరాల్లోకి వెళితే చిరు ఉద్యోగి అయిన పొడేటి అప్పారావు ద్రౌపదిలకు ఇద్దరు పిల్లలుగా కాగా కూతురు పావని, కుమారుడు రవీంద్ర,పావని ఎంఏ బీఈడీ చేయగా రవీంద్ర మొదటి నుండి చురుకుగా ఉంటూ చదువులో ప్రథమ స్థానంలో 10వ తరగతి లో 496 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇంటర్ లో 800 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది అనంతరం ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించి బీటెక్ ఎంటెక్ సునాయాసంగా పూర్తి చేసి మెరిట్ ఆధారంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం నిర్వహిస్తూ ఉండగా నిట్ ఎంట్రెన్స్ ప్రకటన రావడంతో నిట్ లో ప్రతిభను చాటి పీహెచ్డీ ఎంట్రన్స్ లో విజయం సాధించి ఐదు సంవత్సరాల కాలం కృత నిశ్చయంతో చదువే ధ్యేయంగా పీహెచ్డీ లో డాక్టరేట్ పట్టాను కైవసం చేసుకోవడం జరిగింది. ఇంతటి ఘనత వెనుక కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ ఈ విజయాన్ని సాధించడానికి సహకారి గా ఉపయోగపడ్డాయని రవీంద్ర తెలియజేశారు డాక్టరేట్ సాధించిన సందర్భాన్ని మాట్లాడుతూ తల్లిదండ్రులైన పొడేటి అప్పారావు తల్లి ద్రౌపది ఆనందభాష్పాలతో సంతోషాన్ని వ్యక్తపరిచారు, కుటుంబ సభ్యులైన బాబాయి,పిన్ని పోడేటి.వెంకటేశ్వరావు(చిట్టిబాబు)సీత అలాగే అక్కా,బావ మద్దాల. సుబ్రహ్మణ్యం,పావని దంపతులు,మేడా.లక్ష్మణ కుమార్,శిరీషదంపతులు, గంటా.పృథ్వి,అనీషా దంపతులు రవీంద్రకు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ విషయం తెలిసిన చుట్టుపక్కల మండలాల నుండి గ్రామాల నుండి అనేకమంది రవీంద్రకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి 22వ తిరుమల మహా పాదయాత్ర

## -6వ తేదీ ఆకేపాడు నుండి ప్రారంభం



తిరుపతి,నవంబర్ 30 (న్యూస్ 9 ప్రతినిధి) ఈనెల 6వ తేదీ రాజంపేట మండలం ఆకేపాడు నవోదయ కాలనీ సముదాయం నందు వెలసిన శ్రీ ఆఖేపాటి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథరెడ్డి యొక్క 22వ తిరుమల మహా పాదయాత్ర ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు శంకరయ్య, పద్మనాభ రెడ్డి తెలిపారు.ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు పాదయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గోవింద మాలలు ధరించిన వేలాదిమంది భక్తులతో ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా తిరుమలకు మహాపాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆరవ తేదీ రాత్రి రాజంపేట అశోక గార్డెన్స్ నందు వీరందరూ బస చేస్తారని,తిరిగి ఏడవ తేదీ ఉదయం 4-30 గంటలకు తిరిగి మహా పాదయాత్ర ప్రారంభిస్తారని అన్నారు. ఆరోజు రాత్రికి కోడూరు లోని అనంతరాజుపేట హార్టికల్చర్ కాలేజీ నందు బస చేస్తారని,8వ తేదీ తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు మహాయాత్ర తిరిగి ప్రారంభించి కుక్కల దొడ్డిలోని కేశవరెడ్డి స్కూల్ నందు బస చేస్తారని పేర్కొన్నారు. మరుసటి రోజు 9వ తేదీ ఉదయం 6 గంటలకు బస చేసిన ప్రాంతం నుంచి అన్నమయ్య నడచిన కాలిబాట ద్వారా తిరుమల కొండకు చేరుకుంటారని వారు వివరించారు.6వ తేదీ ఆకేపాడు లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు వేద పండితులచే కంకర ధారణ హెూమము భజనలు అన్నదానం తదితర కార్యక్రమాలు జరుగుతాయని,కావున గోవింద మాల భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి పదవీ విరమణ

## -తోటి అధికారులచే ఘనంగా వీడ్కోలు



**తిరుపతి,నవంబర్ 30 (న్యూస్9 ప్రతినిధి)**గత కొన్నేళ్లుగా తిరుపతి జిల్లా ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ హెూదాలో విధులు నిర్వహిస్తున్న ఎం.భాస్కర్ రెడ్డి శనివారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం నందు ఇంచార్జ్ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.జగదీష్ ఆధ్వర్యంలో పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిటిఎంను శాలువా, గజమాలతో సహచర అధికారులు,ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. జగదీష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సిటిఎం భాస్కర్ రెడ్డి ఇన్నాళ్లుగా సంస్థకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని 11 డిపోలకు చెందిన డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు,జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ జి.నరసింహులు, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ,తిరుమల డిపో మేనేజర్ పి. విశ్వనాథ్,రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం అనడానికి..ఇదే నిదర్శనం!

## -టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్



తిరుపతి,నవంబర్ 30 (న్యూస్ 9 ప్రతినిధి) రాష్ట్రంలో బాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం..మంచి ప్రభుత్వమని పెన్షన్ల ద్వారా నిరూపితమైందని టిడిపి సీనియర్ నేత, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు.ప్రతినెల వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు అలాగే గుండె ఇతర ఆరోగ్య సమస్యలతో ఉన్న ప్రజలకు అందిస్తున్నఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం నగరంలోని 3,4,12,36,48,49వ వార్డులలో ఉదయం ఐదు గంటలకే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయన పర్యటించి పెన్షన్లను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ముందు రోజు శనివారమే ప్రభుత్వం పెన్షన్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో 12 వ వార్డు అధ్యక్షురాలు ఆర్. నీలిమ,బూత్ కన్వీనర్ వడ్డేపల్లి రవితేజ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ‘బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయం’.. కోల్‌కతా ఆసుపత్రి నిర్ణయం



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఒక ఆసుపత్రి కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయబోమని స్పష్టం చేసింది. పొరుగు దేశంలోని మైనారిటీ హిందువులపై దాడులు, భారత దేశ జెండాను అవమానించడాన్ని తీవ్ర ంగా పరిగణించినట్లు పేర్కొంది. మానిక్‌తలా ప్రాంతంలోని జేఎన్ రే ఆసుపత్రి అధికారి సుభ్రాంషు భక్త్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ‘ఈ రోజు నుంచి నిరవధిక సమయం వరకు బంగ్లాదేశ్ రోగులను చికిత్స కోసం చేర్చుకోబోమని మేం నోటిఫికేషన్ జారీ చేశాం. భారతదేశం పట్ల వారు చూపిన అవమానాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం’ అని అన్నారు.కాగా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో భారత్ ముఖ్యమైన పాత్ర పోషించిందని సుభ్రాంషు భక్త్ గుర్తు చేశారు. అయినప్పటికీ భారత్ వ్యతిరేక భావాన్ని వారు ప్రదర్శిస్తున్నారని, త్రివర్ణ పతాకాన్ని అవమానించారని విమర్శించారు.మరోవైపు బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై అకృత్యాలకు నిరసనగా నగరంలోని ఇతర ఆసుపత్రులు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోవాలని సుభ్రాంషు భక్త్ పిలుపునిచ్చారు. బంగ్లాదేశీయులకు చికిత్స చేయకూడదన్న తమ నిర్ణయానికి ఇతర ఆసుపత్రుల మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే ఇతర ఆసుపత్రులు కూడా ఇలాంటి చర్యలు తీసుకుంటాయని తాము ఆశిస్తున్నామని అన్నారు.


# బంగారం రుణాల జోరు.. ఏడు నెలల్లో 50 శాతం వృద్ధి..

**హైదరాబాద్ :**ప్రతి ఒక్కరికీ కుటుంబ అవసరాల రీత్యా అత్యవసర పరిస్థితులు వస్తాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు గానీ, సొంతిల్లు కొనుక్కోవాలని గానీ, పిల్లల విద్యావసరాలకు సరిపడా డబ్బు అందుబాటులో లేని పరిస్థితి తలెత్తవచ్చు. అటువంటి పరిస్థితుల్లో బంగారంపై రుణాలు గానీ, పర్సనల్ లోన్లు గానీ తీసుకోవాల్సి వస్తుంది. పర్సనల్ లోన్లతో పోలిస్తే బంగారంపై రుణాలు తేలిగ్గా మంజూరు కావడంతోపాటు వడ్డీ రేట్ల భారం ఎక్కువగా ఉంటుంది. బంగారం తాకట్టుపై కేవైసీ పత్రాలు సమర్పిస్తే చాలు.. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణాలిచ్చేస్తాయి.గతంతో పోలిస్తే బంగారం తాకట్టు రుణాలు పెరిగిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో బ్యాంకుల్లో బంగారం తాకట్టు రుణాలు 50.4 శాతం వృద్ధి చెందాయి. ఇతర పర్సనల్ లోన్ల సెగ్మెంట్‌లో కేవలం సింగిల్ డిజిట్ వృద్ధిరేటు నమోదు కావడం ఆసక్తి కర పరిణామం.



గత మార్చి నెలాఖరు నాటికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,02,562 కోట్ల బంగారం రుణాలు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 18 నాటికి రూ.1,54,282 కోట్ల విలువైన బంగారం రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. 2023-24లో ఏప్రిల్- అక్టోబర్ మధ్య బంగారం రుణాలతో పోలిస్తే 13 శాతం, వార్షిక ప్రాతిపదికన 56 శాతం వృద్ధిరేటు నమోదైంది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్బీఎఫ్సీ).. అన్ సెక్యూర్డ్ రుణాల కంటే సెక్యూర్డ్ రుణాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో రుణ గ్రహీతలు బంగారం రుణాల వైపు మొగ్గు చూపారు. ఇదిలా ఉంటే గత ఏడు నెలల్లో ఎన్బీఎఫ్సీలకు బ్యాంకుల రుణాలు 0.7 శాతం తగ్గి రూ.1.5 లక్షల కోట్లకు చేరుకున్నాయి.బంగారం ధర పెరగడంతో ఇతర రుణాల గ్రహీతలు పాత రుణాల చెల్లింపునకు బంగారం తాకట్టు రుణాలు తీసుకుంటున్నారని, సెక్యూర్డ్ రుణాలకు మొగ్గు చూపుతున్నారని బ్యాంకర్లు చెబుతున్నారు. బంగారం రుణాలకు డిమాండ్ పెరగడానికి ఆర్థికంగా దెబ్బ తినడం కూడా కారణం అని కొందరు విశ్లేషకుల అంచనా. బంగారం తాకట్టు రుణాల విధానాలను సమీక్షించుకోవాలని గత నెలలో బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్బీఎఫ్సీ)ను ఆర్బీఐ ఆదేశించడం గమనార్హం.ఇక పర్సనల్ లోన్లు 5.6 శాతం పెరిగితే, ఇండ్ల రుణాలు రూ.28.7 లక్షల కోట్లకు దూసుకెళ్లాయి. 2023 అక్టోబర్ నాటితో పోలిస్తే ఇండ్ల రుణాలు 36.6 శాతం, వార్షిక ప్రాతిపదికన 12.1 శాతం వృద్ధి చెందాయి. ఇక క్రెడిట్ కార్డులపై రుణాలు గత ఏడు నెలల్లో 9.2 శాతం పురోగతితో రూ.2.81 లక్షల కోట్లకు చేరాయి. గత ఏడు నెలల కాలంలో ఆనల్ లైన్ లావాదేవీలు పెరగడంతో క్రెడిట్ కార్డుల రుణాలు కూడా పెరిగాయి. మరోవైపు వ్యక్తిగత రుణాలతోపాటు ఇతర అన్ సెక్యూర్డ్ రుణాలు 3.3 శాతం పతనం అయ్యాయి.

# పెళ్లి బృందంలోని వ్యక్తిని దొంగగా అనుమానించి.. స్తంభానికి కట్టేసి కొట్టారు



**లక్నో:** పెళ్లి బృందంలోని వ్యక్తిని స్థానికులు దొంగగా అనుమానించారు. అతడ్ని స్తంభానికి కట్టేసి చితక్కొట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అతడ్ని రక్షించారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి చికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న పెళ్లి బృందం పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. ఆ వ్యక్తిని ఇంటికి తీసుకెళ్లింది. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి గోరఖ్‌పూర్‌కు చెందిన పెళ్లి బృందం ఊరేగింపుగా డియోరియా జిల్లా తార్కుల్వా గ్రామంలోని పెళ్లి వేదిక వద్దకు చేరుకున్నది.కాగా, పెళ్లి బృందంలోని ఒక వ్యక్తి మద్యం సేవించాడు. ఒంటరిగా ఆ గ్రామంలో తిరిగాడు. దారి తప్పిన అతడు అర్ధరాత్రి వేళ ఒక ఇంటి తలుపుతట్టాడు. అయితే ముందు రోజు ఆ ప్రాంతంలో చోరీలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని దొంగగా ఇంటి వారు అనుమానించారు. దొంగ, దొంగ అని అరిచారు. దీంతో స్థానికులు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. ఆ వ్యక్తిని పట్టుకున్నారు. బలవంతంగా విద్యుత్ స్థంభానికి కట్టేసి కొట్టారు.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తి కాపాడి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అతడి గాయాలకు చికిత్స చేశారు. మరునాడు ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు ఆ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అతడ్ని తమ వెంట తీసుకెళ్లారు. కాగా, ఆ వ్యక్తిని దొంగగా అనుమానించి స్తంభానికి కట్టేసి కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బద్రు నాయక్



గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తా బద్రు నాయక్

అధ్యక్షులుగా గూగుల్ బద్రు నాయక్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా శనివారం హైదరాబాద్ లో ఎన్నుకున్నారు వ్యవస్థాపక అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ నియామక పత్రాన్ని అందించారు జిల్లాలో పూర్తిస్థాయి మండల కమిటీ నిర్మించాలని ఆదేశించారు . నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆంగోత్ నగేష్ మరియు సేవాలాల్ సేన ఇంచార్జ్ గోపి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎలాంటి విచారణకైనా రెడీ.. ఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నా

## : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**హైదరాబాద్ :** తన హయాంలో గురుకులాల్లో తప్పు చేశానని తేలితే జైలుకు వెళ్ళడానికి సిద్ధం.. ఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందన్న కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.ఆకునూరి మురళీ విద్యా కమీషన్ చైర్మన్ కాకముందు ఒకలా ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారు. ఆకునూరి మురళీ ఫుడ్ పాయిజన్‌పై ఎందుకు మాట్లాడటం లేదు. సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చనిపోతున్నారు. రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. గురుకుల విద్యార్థులు రోడ్ ఎక్కుతున్నారు. ఒకే జిల్లాలో మూడు సార్లు గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారు. 28 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.గురుకులాల్లో పని చేస్తున్న టీచర్లకు ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదు. కేటీఆర్ గురుకుల బాటకు పిలుపునిచ్చారు. గురుకులాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి రిపోర్ట్ ఇస్తాము. గురుకుల బాట పిలుపుతో కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టింది. సీఎం రేవంత్ రెడ్డికి విద్యాశాఖపై అవగాహన లేదు. మతిస్థిమితం లేని మంత్రులతో నాపై రేవంత్ రెడ్డి మాట్లాడిస్తున్నారు. కొండా సురేఖను తెలంగాణ సమాజం తిరస్కరించింది. కొండా సురేఖకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదని ఆర్ఎస్పీ చెప్పారు.నేను ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుకుని ఐపీఎస్ అయ్యాను. దేశ రక్షణ కోసం పనిచేశాను. ఏడు సంవత్సరాల సర్వీసును వదిలి రాజకీయాల్లోకి వచ్చాను. పోలీస్ యూనిఫార్మ్ పక్కన పెట్టి గురుకులాల సెక్రటరీగా తొమ్మిది సంవత్సరాలు పనిచేశాను. గురుకులాలపై రేవంత్ రెడ్డికి, మంత్రులకు శ్రద్ధ లేదు. మంత్రి సీతక్క తన మూలాలు మర్చిపోయి మాట్లాడుతున్నారు. కొండా సురేఖ మత్తులో ఉండి మాట్లాడుతున్నారు. గురుకులాలపై రేవంత్ రెడ్డి కుట్ర చేశారు. ఆరు నెలల నుండి విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు లేవు. ఫుడ్ పాయిజన్ గురించి కనీస అవగాహన మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు లేదు. మీకు చేతకాకపోతే విద్యా శాఖను బీఆర్ఎస్ పార్టీకి అప్పగించండి. నేను తొమ్మిది సంవత్సరాలు గురుకులాల కార్యదర్శిగా ఉన్నా. నా రికార్డ్ సంక్షేమ భవన్‌లో భద్రంగా ఉన్నాయి. అధికారం మీ చేతుల్లో ఉంది. ఏసీబీ మీ చేతుల్లోనే ఉంది. ఎలాంటి విచా రణకు అయినా సిద్ధమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు.

# రైతన్నలకు రేవంత్ రెడ్డి రూ. 63 వేల కోట్ల మోసం

## : సతీష్ రెడ్డి




**హైదరాబాద్ :** రైతు పండుగ పేరుతో గప్పాలు కొట్టుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైతులను నిండా ముంచారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండి పడ్డారు. ఏడాదిలో రూ.54 వేల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక ప్రభుత్వం మాది అని ప్రచారం చేసుకుంటున్నారు. దండగ పనులు చేస్తూ.. రైతు పండుగ అంటూ పొంకనాలు కొడు తున్నారు. కానీ ఇదే తెలంగాణ రైతన్నలకు రేవంత్ రెడ్డి ఈ ఏడాదిలో రూ.63,000 కోట్ల మోసం చేశారని సతీష్ రెడ్డి ధ్వజ మెత్తారు.ఎన్నికల హామీ ప్రకారం రుణమాఫీ రూ. 40,000 కోట్లు చేయాల్సి ఉంటే.. రూ. 18,000 కోట్లు చేసి మిగతా రూ.22,000 కోట్లు ఎగ్గొట్టాడు. భూమి ఉన్న రైతులకు ఎక రాకు 15 వేల రైతు భరోసా ఇస్తామన్నారు. ఆ లెక్కన ఒకసారి రైతు భరోసా 11,400 కోట్లు ఇవ్వాలి. ఈ లెక్కన ఈ సంవత్సరం రెండు సార్లు కలిపి రూ.22,800 కోట్లు చేయాలి. కానీ 7,600 కోట్లు ఇచ్చి 15,200 కోట్లు మోసం చేశాడు. వ్యవసాయ కూలీలకు కూడా డబ్బులు ఇస్తామని చెప్పాడు. రాష్ట్రంలో 1 కోటి మంది కూలీలు ఉన్నారు. అందులో 60 లక్షల మంది ఉపాధి హామీ పథకాన్ని వాడుకుంటున్నారు. కనీసంగా ఒక్కొక్కరికి ఒక ఎకరా లెక్క వేసుకున్నా.. 60 లక్షల రైతు కూలీలకి రూ. 14,400 కోట్లు ఇవ్వాలి. ఇందులో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రైతు కూలీలకు ఇవ్వలేదు అని సతీష్ రెడ్డి తెలిపారు.వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పారు. పోయిన యాసంగి పంటకు చేయాల్సింది 75 లక్షల మెట్రిక్ టన్నులు.. క్వింటాల్‌కు రూ. 500 బోనస్ లెక్కేస్తే రూ.3,750 కోట్లు అవుతుంది. ఈ వానాకాలంలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డే చెప్పారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ.500 లెక్కేస్తే.. రూ.7,650 కోట్లు. ఇందులో ఇప్పటి వరకు ఇచ్చింది కేవలం రూ. 25 కోట్లే. అంటే రూ.7,625 కోట్లు రైతులకు ఇవ్వకుండా మోసం చేశారు. ఈ మోసాలన్నీ కలిపితే వీటి మొత్తం రూ.63 వేల కోట్లు. ఇవి కాకుండా పంటలకు మద్దతు ధర ఇస్తామన్నారు. మొక్కజొన్నకు రూ.2200, కందులకు రూ.6700, సోయాబీన్‌కు రూ.4400, పత్తి రూ.6500, మిర్చి రూ.15 వేలు, పసుపు రూ.12 వేలు, ఎర్రజొన్న రూ.3500, చెరుకు రూ.4000, జొన్నలు రూ.3050 ఇస్తామని చెప్పి అన్నీ ఎగ్గొట్టారు. అవి కూడా కలిపితేఈ మోసం లక్ష కోట్లకు పోయినా ఆశ్యర్యపోవాల్సిన అవసరం లేదు అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు.కానీ ఇవన్నీ పక్కన పెట్టేసి, నోటికొచ్చిన హామీలన్నీ ఇచ్చి ఓట్లేయించుకుని గెలిచి రైతులకిచ్చిన హామీలన్నీ ఎగ్గొట్టి ఇప్పుడు రైతుపండుగ పేరుతో.. రైతులకు ఏదో చేసినట్టుగా కలరింగ్ ఇచ్చుకుంటున్నారు. పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చుకు ంటున్నారు. దౌర్భగ్యం ఏంటంటే.. వరిధాన్యం కొనుగోలుకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చే డబ్బులను కూడా.. తామేదో జేబుల్లోంచి ఇచ్చినట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి అవగాహనా రాహిత్యానికి ఇది ఓ మచ్చుతునక. వరిధాన్యం కొనుగోలుకు ఖర్చుపెట్టిన డబ్బులకు కమీషన్ కూడా కలిపి మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయి. కానీ రేవంత్ రెడ్డికి ఆ విషయం కూడా తెలియదు. కేవలం ప్రతీదాన్ని పబ్లి సిటీ చేసుకోవడం.. చేయనిది కూడా చేసినట్టుగా చెప్పుకోవడం తప్ప.. రాష్ట్రంలోని రైతులకు,

ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కారు చేసింది ఏం లేదు. పబ్లిసిటీ చేసుకున్నంత మాత్రానా.. పని చేసినట్టు కాదు అనే విషయం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రైతుపండుగ పేరుతో రైతులకు దగా చేస్తున్న విషయాన్ని ఒప్పు కుని.. రాష్ట్రంలోని రైతన్నలకు క్షమాపణలు చెప్పాలి. పదే పదే రైత న్నను మోసం చేస్తున్నందుకు రేవంత్ రెడ్డి అదే రైతుల కా ళ్లు మొక్కి క్షమించమని అడగాలి అని సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హత్య కేసులో దోషి.. 108 ఏళ్ల వృద్ధుడికి ‘సుప్రీం’ మధ్యంతర బెయిల్..!



**హైదరాబాద్ :** హత్య కేసులో దోషిగా తేలిన 104 సంవత్సరాల వృద్ధుడికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. చివరి దశలో ఆయన కుటుంబంతో గడిపేందుకు ఆయనకు సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. వివరాల్లోకి వెళితే.. బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో జన్మించిన రసిక్ చంద్ర మండల్ 1988లో చేసిన హత్య కేసులో దోషిగా తేలడంతో జీవిత ఖైదు శిక్ష పడింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఉత్త ర్వుల్లో ‘రిట్ పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో ట్రయల్ కోర్టు షరతులపై పిటిషనర్ మండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని ఆదేశిస్తున్నట్లు’గా పేర్కొంది. రసిక్ చంద్ర మండల్ 1920లో మాల్దా జిల్లాలో గ్రామంలో జన్మించారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారత జాతీయ కాంగ్రెస్ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించిన సంవత్సరం ఇదేకావడం విశేషం.సంవత్సరాలుగా జైలులో ఉంటున్న ఆయన తనకు స్వే చ్ఛను ప్రసాదించాలని కోరుతూ మండల్ సుప్రీంకోర్టులో పిటి షన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఆయన ప్రస్తుతం జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్నారు. 68 సంవత్సరాలు ఉన్న వయసులో హత్య కేసులో దోషిగా తేలారు. వయస్సు సంబంధిత వ్యాధుల కారణంగా అతను జైలు నుంచి పశ్చిమ బెంగాల్‌లోని బాలూర్‌ఘాట్‌లోని ఓ కరెక్షనల్ హోమ్‌కి తరలించారు. తనకు విధించిన శిక్షపై ఆయన సవాల్ చేస్తూ 2018లో అప్పీల్ చేయ ంగా.. కలకత్తా హైకోర్టు తిరస్కరించింది. ఆయన సుప్రీంకోర్టు ఆశ్రయించారు. 2020లో సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో 100వ పుట్టిన రోజు జరు పుకు నేందుకు కొద్ది రోజుల ముందు కోర్టును ఆశ్ర యించి.. వృ ద్ధాప్యం, ఆరోగ్య సమస్యలను పేర్కొంటూ మధ్య ంతర బెయ ిల్‌ను కోరారు. చాలా సంవత్సరాలు కటకటలాల్లో ఉంటున్న ఆయన.. పెరోల్‌పై విడుదల చేయాలని.. లేకపోతే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. పదవి విరమణ చేసిన జస్టిస్ ఏ అబ్దుల్ నజీర్, ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ బెంగాల్ చేసింది.

# సవతి కూతురుపై అత్యాచారం..

## ఒక వ్యక్తికి 141 ఏళ్లు జైలు శిక్ష



**తిరువనంతపురం:** ఒక వ్యక్తి సవతి కూతురుపై పలు ఏళ్లుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. విచారణ జరిపిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుడికి 141 ఏళ్లు జైలు శిక్ష విధించింది. ఒరళలోని మలప్పురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమిళనాడుకు చెందిన కుటుంబం పని కోసం కేరళకు వలస వచ్చింది. అయితే 2017 నుంచి 2020 వరకు సవతి తండ్రి సవతి కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తల్లి ఇంట్లో లేనప్పుడు ఆ బాలికపై అత్యాచారం చేసేవాడు.కాగా, బాధిత బాలిక ఈ విషయాన్ని తన స్నేహితురాలికి చెప్పింది. ఆమె సూచనతో సవతి తండ్రి అకృత్యాలను తల్లికి వివరించింది. దీంతో 2021లో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అంటే నిప్పుతో చెలగాటమే

## : దాసోజు శ్రవణ్ కుమార్



**హైదరాబాద్ :** ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి తెలంగాణ అస్థిత్వాన్ని ధ్వంసం చేసే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే విధంగా, ఉద్యమ ప్రతి రూపంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అంటే నిప్పుతో చెలగాటమే అని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ తల్లి అంటే ఓ దేవత, భూమాత. తెలంగాణ తల్లికి కిరీటం ఉండద్దట.. దేవతకు కిరీటం ఉండకూడదా..? అని సీఎం రేవంత్ రెడ్డిని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ప్రతి పల్లెలో, గల్లీల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయి. ఎన్నింటిని విధ్వంసం చేస్తావ్? రేవంత్ రెడ్డి లెక్క ప్రకారం.. ఒక వేళ కిరీటం రాచరికానికి సింబల్ అయితే.. హిందూ సంప్రదాయమైన దేవుళ్లకు కిరీటం ఉంది. అందరి దేవుళ్లకు కిరీటం తీసేస్తావా రేవంత్ రెడ్డి. తెలంగాణ తల్లికి దేవత స్వరూపం ఉండాలని కిరీటం పెడితే దాన్ని విధ్వంసం చేయాలని ప్రయత్నం చేస్తున్నవ్. కిరీటం అనేది సామాజిక స్ఫూర్తికి వ్యతిరేకం అయితే.. రేవంత్ రెడ్డి కూడా రెడ్డి అని పెట్టుకోవడం సామాజిక స్ఫూర్తికి వ్యతిరేకం. ఎందుకంటే ఆయనే అన్నడు.. రెడ్డి అంటే మేం రాజులం. మేం భూస్వా ములం. మేం రాచరికం కోసమే పుట్టినం. పరిపాలించడం కోసమే పుట్టినం. మేమంతా భూస్వాములుగా ఉండాలని పలు సందర్భాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడారు. సామాజిక, ఉద్యమ స్ఫూర్తి లేకుండా అధికారం అడ్డం పెట్టుకుని చిల్లర మల్లరగా చేస్తున్న ప్రయత్నం దుర్మార్గం. పిచ్చోడి చేతిలో రాయిలా మారింది పరిపాలన. అధికారం ఉందని విర్రవీగుతూ ఉద్యమ చిహ్నాలను విధ్వంసం చేసే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్‌పై కోపంతో.. తెలంగాణపై కోపంతో సైకోలా వ్యవహరిస్తున్నాడు రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.తెలంగాణ అస్తిత్వంపై, ఆత్మపై రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నాడు. కేసీఆర్‌పై అక్కసుతో మొత్తం తెలంగాణ అస్తిత్వాన్ని సర్వనాశనం చేయాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఒక పెద్ద పాపం చేస్తుండు రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా అనే సోయి లేకుండా విచ్చలవిడిగా ఆకృత్యాలకు పాల్పడుతున్నాడు. నీ నిర్ణయం తప్పని ఒప్పుకొని లగచర్లలో ఫార్మాని రద్దు చేసినవ్.. మరి రైతులపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎందుకు రద్దు చేయలేదు..? ఇప్పటికీ జైల్లోనే ఉన్న రైతులను ఎందుకు విముక్తి చేయట్లేదు..? వెంటనే రైతులపై, పట్నం నరేందర్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# బొప్పాయి పండ్లు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు.. రోజూ ఒక కప్పు తింటే చాలు..!



**హైదరాబాద్ :**బొప్పాయి పండు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. నారింజ రంగులో ఉండే ఈ పండు తియ్యగా ఉం టుంది. అందుకనే బొప్పాయి పండును చాలా మంది ఇష్టంగా తింటారు. ఈ పండును ఫ్రూట్ ఆఫ్ ది ఏంజెల్స్‌గా పిలుస్తారు. బొప్పాయి పండు ఎంతో తియ్యనైన రుచిని కలిగి ఉంటుంది. ఇది కేవలం తియ్యగా ఉండడమే కాదు మనకు కావల్సిన అనేక పోషకాలను అందిస్తుంది. బొప్పాయి పండులో విటమిన్లు ఎ, సి, ఇ లతోపాటు అనేక బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. అం దువల్ల ఈ పండును తింటే మనకు ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. బొప్పాయి పండ్లు మనకు ఏడాది పొడవునా అ న్ని సీజన్లలోనూ లభిస్తాయి. కనుక ఈ పండ్లను ఎప్పుడైనా సరే తినవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు.జీర్ణవ్యవస్థకు..బొప్పాయి పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లను జీర్ణం చేసి జీర్ణశ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. బొప్పాయిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువే. ముఖ్యంగా బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్ ఈ పండ్లలో అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉం చుతాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు లివర్ పనితీరును మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. బరువు తగ్గ డంలో ఎంతో సహాయం చేస్తాయి. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బొప్పాయి పండ్లు గొప్ప వరమని చెప్పవచ్చు. ఈ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే బరువును తగ్గించుకుని నియంత్రణలో ఉంచుకోవచ్చు.రక్త సరఫరా. .బొప్పాయి పండ్లలో అనేక విటమిన్లతోపాటు పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసు కోవచ్చు. బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉం టాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు రోజూ బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేసి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది.
చర్మ సంరక్షణ..బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, మలబద్దకం, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి చర్మాన్ని సంరక్షిస్తాయి. బొప్పాయి పండ్లను తింటుంటే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా తయారవుతుంది. చర్మానికి తేమ లభిస్తుంది. చలికాలంలో చర్మం పగలకుండా ఉంటుంది. అలాగే యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. బొప్పాయి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే ఫైబర్, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించి గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. దీంతోపాటు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. ఇలా బొప్పాయి పండ్లను తినడం వల్ల మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఏడాదిలో ఏడుగురు, ఏసీబీ దాడులంటే ఉద్యోగులకు మామూలే!



**హైదరాబాద్ :**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు సర్వసాధారణం అయ్యాయి. ఈ జిల్లాలో ఏడాది వ్యవధిలో ఏడు ఏసీబీ కేసులు నమోదుయ్యాయి. ఉద్యోగుల్లో ఏసీబీపై భయం పోయిందని, కొన్నాళ్లు మళ్లీ ఉద్యోగం వస్తుందనే అతినమ్మకం లంచావ తారం ఎత్తుతున్నారన్న విమర్శలు లేకపోలేదు.ఏడాదిలో ఏడు గురు, ఏసీబీ దాడులంటే ఉద్యోగులకు మామూలే!ఉమ్మడి ఆది లాబాద్ లో ఏసీబీ దాడులు ఉద్యోగులకు సర్వ సాధారణంగా మారిపోయాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ఎన్నో దాడులు జరిగినప్పటికీ ఏ ఒక్క ఉద్యోగిలో చలనం లేనట్టుగా ఉన్నారు. మూడు పార్టీల నాయకుల పాలనతో ఉద్యోగులలో భయం లేకుండా పోయింది. నిర్మల్ జిల్లాలో సరిగ్గా ఏడాది వ్యవధిలో ఏడు ఏసీబీ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో నగదు తీసుకుంటూ పట్టుబడిన కేసులే ఉన్నాయి. కొందరు అధికారులపై ప్రాపర్టీ కేసులు వేరుగా నమోదయ్యాయి. గతేడాది అక్టోబర్ 29వ తేదీన స్టేషన్ బెయిల్ కోసం మామడ ఎస్సై రాజు రూ.10 వేలు నగదు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. నవంబర్ 4వ తేదీన నిర్మల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ చేసే విషయంలో జూనియర్ అసిస్టెంట్ అరుణ్, తాత్కాలిక ఉద్యోగి రాజు రూ.8 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. గత ఏడాది డి సెంబర్ 18న కడెం మండలానికి చెందిన ఒక కార్మికుడు జిల్లా కార్మిక అధికారి సాయిబాబాకు రూ.25 వేలు లంచం ఇస్తూ ఏసీబీ అధికారులకు పట్టించారు.ఈ ఏడాది జనవరి 10వ తేదీన కడెం మండలం మద్దిపడగ గ్రామానికి చెందిన ఒకరు గిఫ్ట్ డీడ్ విషయంలో తహసీల్దార్ రాజేశ్వరి డిప్యూటీ తహసీల్దార్ చిన్నయ్యలు రూ.9 వేలు లంచం తీసు కుంటూ ఏసీబీకి చిక్కారు. అదే నెల 25వ తేదీన నిర్మల్ పురపాలక సంఘంలో ఒక ఇంటి అసెస్మెంట్ విషయంలో రూ.3500 లంచం తీసుకుంటూ మున్సిపల్ రెవెన్యూ అధికారి గంగాధర్ బిల్ కలెక్టర్ నవంత్ లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కాగా ఈనెల 13న సొంత శాఖలో పనిచేస్తున్న సహచర ఉద్యోగి సర్వీసు పుస్తకంలో కొన్ని ఎంట్రీలు చేసే విషయంలో లంచం తీసుకుంటూ నిర్మల్ పురపాలక శాఖ ఉద్యోగి షాకీర్ ఏసీబీకి చిక్కారు. ఈ ఘటన జరిగి పక్షం రోజులు గడవకముందే తాజాగా జిల్లా కేంద్రంలోని కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జగదీష్ సేత్వార్ జారీ చేసేందుకు రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడడం కలకలం రేపింది.వరుస ఏసీబీ దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగుల ఒంట్లో భయం లేకుండా పోతుండడం చర్చకు దారి తీస్తుంది. ఏసీబీ అంటే అసలు భయమే లేకుండా పోతుంది. అవినీతి నిరోధక శాఖ అంటేనే గతంలో హడలిపోయేవారు. ఏసీబీ దాడులు అంటూ ఎప్పుడో ఒకసారి వినిపించేది. కానీ లంచం తీసుకోవడం.. అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కడం సాధారణంగా మారిపో యింది. లంచం తీసుకుంటూ పట్టుబడితే కొంతకా లానికి ఉద్యోగం రాకుండా పోతుందా? మళ్లీ ఉద్యోగం కచ్చితంగా వస్తుందన్న అతి నమ్మకం ఉద్యోగులు అధికారులను లంచావతారులుగా మారుస్తుంది. నిర్మల్ జిల్లాలోని సరిగ్గా ఏడాది తిరగక ముందే ఏడుగురు ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖకు చిక్కడం పెరుగుతున్న లంచాల ఉద్ధృతికి అద్దం పడుతుంది. సత్వరమే పనులు చేయించుకునేవారు దొడ్డి దారిన లంచాలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు. అలాంటి కేసులు అసలు బయటకు రావడం లేదు. ప్రధానంగా రెవెన్యూ, పురపాలక, రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి భారీగా జరుగుతు ందన్న ఆరోపణలు ఉన్నాయి. తాజా పరిస్థితులను అవుతున్నది.

# ఓరుగల్లులో హడలెత్తిస్తున్న చైన్ స్నాచర్లు.. బయటకు రావాలంటే జంకుతున్న మహిళలు




**హైదరాబాద్ :**వరంగల్‌లో చైన్ స్నాచర్లు హడలెత్తిస్తున్నారు. చైన్ స్నాచర్ల బెడదతో మహిళలు బయటకు రావాలంటే జంకుతున్నారు. మట్వాడా పీఎస్ పరిధిలో ముగ్గు వేస్తున్న ఓ వృద్ధురాలి మెడ నుంచి దుండుగుడు చైన్ లాక్కెల్లాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. వారంతా సీసీ కెమెరాలు పరిశీలించే పనిలో పడ్డారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్‌వరంగల్ నగరం లోని మట్వాడాలో ఓదెల ప్రమీల అనే వృద్ధురాలు నివసిస్తోంది. శనివారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ప్రమీ ల ఇంటి ముందు ముగ్గు వేస్తోంది. గమనించిన ఓ యువకుడు ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును తెంపుకునే ప్రయత్నం చేశా డు. ప్రమీల అడ్డుకునే ప్రయత్నం చేయగా.. ఆమెను నెట్టేసి అక్కడి నుంచి ఉడాయించాడు. ఆమె కింద పడిపోగా.. స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనా స్థలానికి ఏసీపీ..చైన్ స్నాచింగ్ విషయం తెలిసిన వెంటనే వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, తన సిబ్బ ందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆ సమీపంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించే పనిలో పడ్డారు. గుర్తు తెలియని వ్యక్తి ఒకరు నడుచుకుంటూ వచ్చి చైన్ స్నాచింగ్‌కు పాల్పడగా.. కొంత దూరంలో బైక్ పై ఉన్న మరో వ్యక్తి ఆయ నకు సహకరించినట్లు గుర్తించారు.

# కొండా సురేఖ దంపతుల అఘాయిత్యాలకు గెస్ట్ హౌస్‌ల గోడలే సాక్ష్యం.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** కొండా సురేఖ దంపతుల అఘాయిత్యాలకు వరంగల్‌లోని ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లు, మీ ఫాం హౌస్‌ల గోడలే సాక్ష్యమని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వెనుకాల ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర ఉందని మంత్రి కొండా సురేఖ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇవాళ మీడియాతో మాట్లాడారు.మీ గురించి తెలంగాణతో పాటు వరంగల్ ప్రజలకు తెలుసు. మీ కుటుంబం చేసిన అఘాయిత్యాల వల్ల ఎంతో మంది జీవితాలు నాశనం అయ్యాయి. మరి ముఖ్యంగా విద్యార్థుల జీవితాలు, యూనివర్సిటీ హాస్టళ్లలో మీ కుటుంబం చేసిన అఘాయిత్యం వల్ల ఎంతో మంది బలయ్యారు. వరంగల్‌లో ఉండే గెస్ట్ హౌస్‌లు, మీ ఫామ్ హౌస్‌లు ఈ అఘాయిత్యాలకు సాక్ష్యం. 2002లో ఇప్పుడున్న జమ్మూకశ్మీర్ డీజీపీ నళిని ప్రభాకర్ మీ కుటుంబానికి హన్మకొండ చౌరస్తాలో బహిరంగంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. దానికి సాక్షి మీ వర్ధన్నపేట ఎమ్మెల్యే.. ఒకప్పుడు సీఐగా ఉన్న కేఆర్ నాగరాజు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.నాతో పాటు కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత మీకు ఉన్నదా.. సురేఖ గారూ..? రోజు బీర్లు, బిర్యానీలు, రేవ్ పార్టీల గురించి వీడియోలు చేసే మీరు.. ఆకలితో అలమటిస్తూ.. ప్రతి రోజు విషాహారం తిని తల్లడిల్లుతున్నా.. వైద్యం దొరకని ధీనమైన స్థితిలో ఆర్తనాదాలు చేస్తున్న పిల్లల బాధలు మీకు అర్థమైత లేవా..? ఒక మాతృమూర్తిగా మీరు మాట్లాడాల్సిన మాటలేనా ఇవి..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా బీఆర్ఎస్వీ గురుకుల బాట 85220 44336 నంబర్‌కు వాట్సాప్ చేయొచ్చు. ఫొటోగ్రాఫ్స్, వీడియోస్ ఉంటే పంపించండి.. ఆ సమస్యలపై మేం పోరాటం చేస్తాం. అసలు సమస్యను పక్కన పెట్టి.. ప్రతిపక్షం మీద బురద జల్లడం సరికాదు. మేం కుట్రలు చేస్తున్నామనడం సరికాదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# రండి.. మీ అనుమానాలను నివృత్తి చేస్తాం : కాంగ్రెస్ లేఖపై స్పందించిన ఈసీ




**హైదరాబాద్ :**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేస్తోన్న విషయం తెలిసిందే. ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సహా అగ్ర నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక ఈ అంశంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఈసీకి లేఖ రాశారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారంటూ పోలింగ్ డేటాలోనూ తేడాలున్నాయని లేఖలో ప్రస్తావించారు. వ్యక్తిగతంగా హాజరై తమ అనుమానాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ రాసిన లేఖపై ఈసీ తాజాగా స్పందించింది. ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయని తెలిపింది. కాంగ్రెస్ నేతల చట్టపరమైన ఆందోళనను తాము పరిశీలిస్తామని హామీ ఇచ్చింది. వారికిఫలితాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తామని తెలిపింది. ఈమేరకు డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రతినిధులు రావాలని ఆహ్వానించింది. ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాతే రాతపూర్వకంగా సమాధానం ఇస్తామని ఈసీ స్పష్టం చేసింది.కాగా, ఇటీవలే వెల్లడైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విపక్ష మహా వికాస్ అఘాడీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసింది. కూటమిలోని బీజేపీకి 132, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. విపక్ష కూటమిలోని కాంగ్రెస్‌కు 16, శివసేన (యూబీటీ) 20, ఎన్సీపీ (ఎస్పీ) 10 స్థానాల్లో మాత్రమే గెలుపొందాయి.

# సంభల్‌ను సందర్శించకుండా.. ఎస్పీ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌ను సందర్శించేందుకు ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ప్రయత్నించింది. మొఘల్ కాలం నాటి షాహి జామా మసీదులో సర్వే నేపథ్యంలో నవంబర్ 24న అక్కడ హింస చెలరేగింది. రాళ్లు రువ్వి, వాహనాలకు నిప్పు పెట్టిన ఆందో ళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఈ హింసాకాండలో నలుగురు వ్యక్తులు మరణించగా పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఈ హింసపై దర్యాప్తు కోసం అసెంబ్లీలో ప్రతిపక్ష నేత మాతా ప్రసాద్ పాండే నేతృత్వంలో 15 మంది సభ్యులతో బృందం ఏర్పాటైంది. శనివారం ఎస్పీ బృందం సంభల్ చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. బయట వ్యక్తులు సంభల్‌లో ప్రవేశించకుండా డిసెంబర్ 10 వరకు నిషేధ ఆదేశాలను ఆ జిల్లా యంత్రాంగం జారీ చేసినట్లు ఆ బృందానికి తెలిపారు.కాగా, తమ పార్టీ బృందాన్ని సంభల్‌లోకి ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకోవడంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. నిషేధం విధించడం బీజేపీ ప్రభుత్వ పరిపాలన, ప్రభుత్వ నిర్వహణ వైఫల్యమని విమర్శించారు. సంభల్‌లో అల్లర్లు సృష్టించాలని కలలు కన్న వారిపై ప్రభుత్వం ముందే నిషేధం విధించి ఉంటే మత సామరస్యం, శాంతియుత వాతావరణానికి భంగం కలిగి ఉండేది కాదన్నారు. నిర్లక్ష్యం, కుట్ర పూరితంగా వ్యవహించిన సంభాల్‌లోని మొత్తం పరిపాలనా యంత్రాంగాన్ని సస్పెండ్ చేయాలని అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# ఫెంగల్ తుఫాను ఎఫెక్ట్.. మొదలైన వర్షాలు.. సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ఫెంగల్ తుపానుగా మారింది. గంటకు 12 కిమీ వేగంతో తుపాను ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కి.మీ దూరంలో , చెన్నైకి 140 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది.ఈరోజు సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.తుపాను ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని తెలిపారు. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి 70 నుంచి 90 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని పేర్కొన్నారు. వాయుగుండం కారణంగా నెల్లూరు, చిత్తూరు , కడప జిల్లాల్లో ఫ్లాష్‌ఫ్లడ్‌కు అకాశముందని హెచ్చరికలు రావడంతో ఏపీ సర్కార్ అప్రమత్తమయ్యింది.పెంగల్



తుపాన్ ప్రభావంతో తిరుమలలో నిన్న రాత్రి నుంచి భారీ ఈదురుగాలులతో వర్షం పడుతుంది. నెల్లూరు జిల్లాలో కావలి, అల్లూరు, దరదర్తి, బోగోలు మండల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. తుమ్మలపెంట సముద్రతీరం వద్ద అలలు ఎగిసిపడు తున్నాయి.ఫెంగల్ తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్షఫెంగల్ తుపాన్ ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకావముందని వాతావరణశాఖ హెచ్చరికల మేరకు ఏపీ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో సమీక్షను నిర్వహించారు.తుపాను కారణంగా అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని, ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆకస్మిక వరదల సూచన దృష్ట్యా డిజాస్టర్ టీమ్‌ను సిద్ధంగా ఉంచాలని, ఆదేశించారు.

# భారత్‌లో భారీగా పాముకాటు మరణాలు.. రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు..!



**హైదరాబాద్:**ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్, గుండెజబ్బులు ప్రధాన కారణంగా పేర్కొం టున్నారు. అయితే, మరికొన్ని సమస్యలతోనే ఏటా మిలియన్ల మంది ప్రాణాలు కోల్పో తు న్నారు. ఇందులో ఒకటి పాముకాటు మర ణాలు. ప్రపంచ వ్యాప్తంగా పాముకాటు కార ణంగా సంభవి స్తున్న మరణాల రేటులో భారత్‌లో అత్యధికంగా ఉన్నది. ఓ అంచనా ప్రకారం ఏటా 45,900 నుంచి 58వేల మంది వరకు పాముకాటు కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి అన్ని రాష్ట్రలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్య కార్యదర్శులకు లేఖ రాశారు. పాముకాటు కేసులు, మరణాలను 'నోటిఫై చేయదగిన వ్యాధి'గా మార్చాలని సూచించారు. దాంతో దాంతో ఒకపై పాముకాటు మరణాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సి రానున్నది.2030 నాటికి పాముకాటు మరణాలను సగానికి తగ్గించాలని ఆరోగ్యశాఖ కార్యదర్శి కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ 2030 నాటికి పాముకాటు మరణాల నివారణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించింది. పాముకాటుతో మరణంతో పాటు వైకల్యానికి దారి తీస్తుందని కార్యదర్శి పేర్కొన్నారు. రైతులు, గిరిజనులు ఎక్కువగా ప్రమాదంలో ఉన్నారని తెలిపారు. పాముకాటు కేసులు, మరణాలను నిఘాను పెంచడమే ప్రణాళిక ప్రధాన లక్ష్యమని చెప్పారు. పాముకాటు వ్యాధులు, మరణాలను ప్రజారోగ్య చట్టం.. ఇతర వర్తించే చట్టం ప్రకారం.. 'నోటిఫై చేయదగిన వ్యాధులు'గా మార్చాలని అభ్యర్థించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాలు (మెడికల్ కాలేజీలతో సహా) పాముకాటు కేసులు, మరణాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది.

# ఆసియా అభివృద్ధి బ్యాంకు వద్ద కేంద్రం 98 మిలియన్ల రుణం.. ఎందుకంటే..?!




**హైదరాబాద్ :**ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) వద్ద కేంద్ర ప్రభుత్వం 98 మిలియన్ డాలర్ల రుణం తీసుకున్నది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపు కోసం కేంద్రం ఈ రుణం తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ శుక్రవారం ప్రకటించింది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపునకు.. ఆయా పంటలకు చీడ పీడల నివారణకు ఈ రుణం ఉపయోగిస్తామని ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 'బిల్డింగ్ ఇండియా'స్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్' అనే అంశంపై జరిగిన ఒప్పందం మీద ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి జుహీ ముఖర్జీ, ఏడీబీ ఇండియా ప్రతినిధి కైవై యేయో సంతకాలు చేశారు. ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత జూహీ ముఖర్జీ స్పందిస్తూ.. 'రైతులకు ఆరోగ్యకరమైన పంటల దిగుబడి పెంచడానికి ఏడీబీ నిధులను వినియోగిస్తాం' అని పేర్కొన్నారు. భారత్ ఆత్మ నిర్భర్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ (సీపీపీ) కింద ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఏడీబీ ప్రతినిధి కైవే యేయో తెలిపారు.

# కృష్ణా జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి




**అమరావతి :** ఏపీలోని కృష్ణా జిల్లాలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. కంకిపాడు మండలం పునాదిపాడు వద్ద కారు, వ్యాను ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. కారులో ఉన్న ముగ్గురు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.వ్యాన్ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్ రక్షించేందుకు స్థానికులు, పోలీసులు తీవ్రంగా ప్రయత్నించి బయటకు తీశారు. అనంతరం అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు.

# రంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖ ఏఈఈ ఆస్తులు రూ. 17.73 కోట్ల పైనే..

**హైదరాబాద్ :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం 6 గంటల నుంచి నిఖేశ్ బంధువులతో పాటు సన్నిహితుల ఇళ్లలో కలిపి మొత్తం 19 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు.ఈ సోదాల్లో 5 ఇండ్లు, 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, 6 ప్లాట్లు, 2 వ్యాపార సముదాయాలకు సంబంధించిన ఆస్తులు బయటపడ్డాయి. స్థిరాస్తులు, చరాస్తులు కలిపి మొత్తం రూ. 17,73,53,500 విలువ చేస్తాయని అధికారులు వెల్లడించారు. కేజీల కొద్దీ బంగారం లభ్యమైనట్లు సమాచారం.ఆరు నెలల క్రితమే సస్పెన్షన్‌ఓ దరఖాస్తుదారుడిని అధికారులు రూ. 2.50 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో 6 నెలల క్రితం ఏసీబీ సోదాలు జరిగాయి. లంచం తీసుకుంటూ ఈఈ బన్సీలాల్, ఏఈ నిఖేశ్, కార్తీక్ ఏసీబీకి చిక్కారు. ప్రస్తుతం నిఖేశ్ కుమార్ సస్పెన్షన్‌లో ఉన్నారు.

# ఉత్తరప్రదేశ్ కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం : టీటీడీ సన్నహాలు



**తిరుమల :** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహి ంచ నున్న ప్రతిష్టాత్మక కుంభ మేళా కార్య్ర కమంలో శ్రీవారి నమూనా ఆల యాన్ని ఏర్పాటుకు టీటీడీ నిశ్చయించింది. దేశవ్యాప్తంగా హిందు ధర్మ ప్రచారం కోసం టీటీడీ ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు వెల్లడించారు.ఇందులో భాగంగా టీటీడీ జేఈవో గౌతమి ఉత్తరప్రదేశ్ లో కుంభమేళా అధికారి విజయ్ కిరణ్ ఆనంద్‌ను శనివారం లాంఛనంగా కలిశారు.

ప్రయాగరాజ్‌లో ఆలయం ఏర్పాటుకు ఆరో సెక్టార్‌లో 2.50 ఎకరాల స్థలాన్ని టీటీడీకి కేటాయించింది. ఈ సందర్భంగా జేఈవో ఆ స్థలాన్ని టీటీడీ అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.ముఖ్యంగా కుంభమేళాకు తరలివచ్చే ఉత్తరాది భక్తులను దృష్టిలో ఉంచుకుని నమూనా ఆలయం వద్ద ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్థలాన్ని పరిశీలించిన టీటీడీ బృందంలో హెచ్ డీపీపీ సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి, ఈఈ సురేంద్రనాథ్ రెడ్డి, స్థానిక అధికారులు ఉన్నారు.

# చికాగోలో కాల్పులు - ఖమ్మం విద్యార్థి మృతి, శోకసంద్రంలో కుటుంబం

**హైదరాబాద్ :** అమెరికాలో మరో తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. చికాగో లో దుండగులు జరిపిన కాల్పుల్లో ఖమ్మం జిల్లాకు చెందిన 26 ఏళ్ల సాయి తేజ మృతి చెందాడు. నాలుగు నెలల క్రితమే సాయితేజ అమెరికా వెళ్లినట్లు తెలిసింది. స్వగ్రామం రామన్నపేటలో విషాదం నెలకొంది.ఖమ్మం విద్యార్థి మృతిఆ తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయి పొరుగు దేశం వెళ్లిన తమ పుత్రుడు ఎంతో గొప్ప ప్రయోజకుడవుతాడని ఆ అమ్మా, నాన్నలు కన్న కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. అమెరికాలో శనివారం తెల్లవారు జామున జరిగిన విచక్షణారహిత కాల్పుల్లో ఖమ్మం జిల్లాకు చెందిన ఓ విద్యార్థి సాయితేజ మృత్యువాత పడ్డాడు.ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నూకారపు కోటేశ్వరరావుకు ఒక కుమారుడు సాయి తేజ(22) ఉన్నాడు. కాగా కొడుకుని గొప్ప చదువులు చదివించి గొప్ప వాడిగా చూడాలనుకున్న ఆ తల్లిదండ్రులు అమెరికా పంపాలని నిర్ణయించారు.

అనుకున్నదే తడవుగా చకచకా ఏర్పాట్లు పూర్తి చేసుకుని గత మూడు నెలల కిందటే అమెరికా విమానం ఎక్కించారు.అక్కడ తమ కుమారుడు ఉన్నత చదువులు చదువుకుంటూ ఖర్చుల నిమిత్తం ఓ చిన్న ఉద్యోగం చేసుకుంటున్నాడన్న భరోసాతో ఆ తల్లిదండ్రులు ఉన్నారు. సాయి తేజ షాపింగ్ మాల్ లో పార్ట్ టైమ్ పని చేస్తూ అక్కడ కళాశాలలో ఎమ్మెస్ చదువుకుంటున్నాడు.ఇంతలోనే పిడుగులాంటి వార్త..తమ కొడుకు అమెరికాలో చదువుకుంటున్నాడని బంధువులతో చెప్పుకుని మురిసిపోయిన ఆ ఆనందం మూడు నెలలు తిరిగేసరికి ఆవిరైపోయింది. రాత్రి ప్రశాంతంగా నిద్రించిన వారికి తెల్లవారేలోపే పిడుగులాంటి వార్త చెవిన పడింది.శనివారం కొంతమంది ఉగ్రవాదులు షాపింగ్ మాల్ లోకి వచ్చి సాయి తేజ పై కాల్పులు జరిపి షాప్ లో నగదు



దోచుకెళ్లారు. హఠాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనలో సాయి తేజ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అనుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో ఖమ్మం జిల్లా రామన్నపేట గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

# తెలంగాణ పబ్లిక్ కమిషన్ ఛైర్మన్ గా బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్ :**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త ఛైర్మన్ బుర్రా వెంకటేశం పేరు ఖరారైంది. డిసెంబర్ 3వ తేదీన ప్రస్తుత ఛైర్మన్ మహేందర్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. ఈ మేరకు వెంకటేశంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం ఆయన విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు.బుర్రా వెంకటేశం జనగామ జిల్లాలో జన్మించారు. 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం కీలక శాఖలను చూస్తున్నారు. రాజ్‌భవన్ సెక్రటరీగా ఉండటంతో పాటు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.గవర్నర్ ఆమోదముద్ర%ప్రస్తుత ఛైర్మన్ మహేందర్‌రెడ్డి పదవీకాలం వచ్చేనెల 3తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో మహేందర్ రెడ్డి స్థానంలో మరొకరిని నియమించేందుకు తెలంగాణ ప్రభుత్వం కొద్దిరోజుల కిందటే నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. నవంబర్ 20వతేదీతో ప్రక్రియ పూర్తి అయింది.

ప్రభుత్వం నియమించిన స్క్రీనింగ్ కమిటీ.. ఈ దరఖాస్తులను పరిశీలించి బుర్రా వెంకటేశం పేరును ఖరారు చేసింది. నియామకం ఆమోదం కోసం ఫైల్‌ను రాజ్‌భవన్‌కు పంపించగా గవర్నర్ ఆమోదముద్ర వేశారు.మరోవైపు మూడు, నాలుగు నెలల వ్యవధిలోనే టీజీపీఎస్సీ కమిషన్ సభ్యురాలు అనితా రాజేంద్ర, ఆ తర్వాత రామ్మోహన్‌రావు వరుసగా పద వీవిరమణ పొందనున్నారు. దీంతో టీజీపీఎస్సీ సగానికి పైగా ఖాళీ కానుంది. ఈ పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు.టీజీపీఎస్సీకి కొత్తగా 142 పోస్టులను క్రియేట్ చేస్తూ.. ప్రభుత్వం ఇటీవల జీవో కూడా జారీ చేసింది. వీటిలో 73 పోస్టులను కొత్తగా రిక్రూట్ చేయనుండగా.. 58 పోస్టులను ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై ఫిల్ చేయనున్నారు. మిగతా 11 పోస్టులను పదోన్నతులిచ్చి నింపుతారని తెలుస్తోంది.దీనికి సంబంధించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# తెలంగాణ రైతులకు శుభవార్త ఇవాళ మరో 3 లక్షల మందికి రుణమాఫీ..!

**హైదరాబాద్ :**ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. 'రైతు పండగ' కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. రైతులతో భారీ సభను ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది.సీఎం రేవంత్ ప్రకటనప్రధానంగా రైతు రుణమాఫీపై సీఎం ప్రకటన ఉండనుందని తెలిసింది. ఇప్పటికే మూడు విడతలు పూర్తి కాగా నాల్గో విడతలో మరో 3 లక్షల మందికి రుణమాఫీ స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. వీరంతా కూడా రుణమాఫీ కోసం చాలా రోజులుగా ఎదురుచూస్తున్నారు. అయితే పలు సాంకేతిక కారణాల రీత్యా వీరికి రుణమాఫీ కాలేదు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియ పూర్తి కావటంతో వీరికి కూడా మాఫీ చేయాలని సర్కార్ సిద్ధమైంది. ఇటీవలే షాద్ నగర్ లో మాట్లాడిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల పాలమూరు రైతన్న సభలో రుణమాఫీ నిధులను విడుదల చేస్తామని చెప్పారు. అయితే ఇందుకు సంబంధించి అధికారికంగా ప్రకటన అయితే రాలేదు. మరోవైపు రూ. 3 లక్షల మందికి మాఫీ చేసేందుకు రూ. 3వేల కోట్లను సిద్ధం చేసినట్లు తెలిసింది.రైతన్న సభకు అన్ని జిల్లాల నుంచి భారీగా రైతులు తరలిరానున్నారు. ఇందుకోసం ప్రభుత్వం విస్తృత



ఏర్పాట్లు చేసింది. రుణమాఫీనే కాకుండా రైతుభరోసాపై కూడా ప్రకటన ఉండే అవకాశం ఉంది. రుణమాఫీపై ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వెంటఽ రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ కానున్నాయి.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస రూ.2 లక్షల పంట రుణాల మాఫీ పథకాన్ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 22,22,067 మంది రైతులకు రూ.17,869.22 కోట్లను మాఫీ చేసింది. మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులను జమ చేసింది.అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. వారి వివరాలను సేకరించింది.

కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది. ఇందుకోసం నిధులను కూడా సిద్ధం చేసింది. సీఎం ప్రకటన చేయగానే వీటిని నేరుగా ఆయా రైతుల ఖాతాల్లో జమ చేస్తారు.ప్రజాపాలన విజయోత్సవాలు:డిసెంబర్ 1 నుంచి 9 వ తేదీ వరకు రాష్ట్రమంతా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. డిసెంబర్ 4 వ తేదీన పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపనుంది. ఈ వేదికగా గ్రూప్ 4 తో పాటు వివిధ రిక్రూట్‌మెంట్ల ద్వారా ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించనుంది.

డిసెంబర్ 1 వ తేదీ నుంచి శాఖల వారీగా నిర్దేశించిన మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ విజయోత్సవాల్లో భాగంగానే ఇవాళ పాలమూరులో రైతన్న సభను నిర్వహిస్తున్నారు.

# కంచే చేను మేస్తోంది.. పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో గంజాయి.. ఊహించని ట్విస్ట్ ఇది!



**హైదరాబాద్ :** గంజాయి రవాణాపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. పోలీసులు గట్టి నిఘాపెట్టి గంజాయి స్మగ్లర్లను పట్టుకుంటున్నారు. ఇక్కడిదాకా బాగానే ఉన్నా పట్టుకున్న గంజాయి ఎక్కడికి పోతుందో మాత్రం పట్టించుకోలేదు. ఫలితంగా పోలీసులు పట్టుకున్న గంజాయి స్టేషన్ నుంచి ఓ కానిస్టేబుల్ ఇంటికి చేరుతోంది.తెలంగాణలో ఇటీవల గంజాయి గుప్పుమంటోంది. ఎక్కడి నుంచి వస్తుందో ఏమోగానీ.. యువతను చిత్తు చేస్తోంది. దీంతో రేవంత్ సర్కారు సీరియస్‌గా గంజాయి నిర్మూలనపై ఫోకస్ పెట్టింది. పోలీసు శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. పోలీసులు కూడా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని.. గంజాయి స్మగ్లర్ల ఆటకట్టిస్తున్నారు. క్వింటాళ్ల కొద్ది గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నారు.అటు ప్రభుత్వం, ఇటు పోలీసులు చేస్తున్న ఈ పని బాగానే ఉంది. కానీ.. కంచే చేను మేసింది. అవును.. గంజాయి నిర్మూలన కోసం పని చేయాల్సిన పోలీసు ఇంట్లోనే గంజాయి దొరికింది. ఈ ఘటన వరంగల్ కమిషనరేట్ పరిధిలో సంచలనంగా మారింది. కాజీపేట పోలీసు డివిజన్ కరీంనగర్ రోడ్డులోని పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ కానిస్టేబుల్ జోరుగా గంజాయి దందా సాగిస్తున్నారు.నర్సంపేటకు చెందిన ఈ కానిస్టేబుల్ ఇంట్లో.. ప్రత్యేక విభాగం పోలీసులు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సంచలన విషయాలు తెలిసినట్టు సమాచారం.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వైకుంఠ దామ నిర్వహణ బాగుంది



- వైకుంఠ దామాన్ని పార్కులా తయారు చేసుకున్నాం
- మాజీ మంత్రి హరీశ్ రావు
- ప్రశాంత్ నగర్ వైకుంఠ దామం సందర్శన
- కమిటీ సభ్యులకు శాలువా తో సత్కారం

**సిద్దిపేట :**

సిద్దిపేట బైపాస్ రోడ్డు లో గల ప్రశాంత్ నగర్ వైకుంఠ దామం నిర్వహణ బాగుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శని వారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ వైకుంఠ దామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట వైకుంఠ దామాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.2కోట్ల తో అభివృద్ధి చేసుకున్నామన్నారు. వైకుంఠ దామం అర్థ వంతంగా, సంస్కార వంతంగా తీర్చి దిద్దామన్నారు. ఇది వైకుంఠ దామం కాదు ఒక పార్క్ మాదిరిగా తయారు చేసుకున్నామన్నారు. రోజు మార్నింగ్ వాకింగ్, యోగ ఇతర సమావేశాలు చేసుకొనే వీలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. అంతిమ సంస్కారం వచ్చే వారికి బాధను మరిచి పోయే విధంగా ఒక ఆహ్లాద భరిత వాతావరణం కల్పించామన్నారు. వైకుంఠ దామం నిర్వహణ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమయ్యే విధంగా అన్ని వసతులు ఉండేలా చుడాలని చెప్పారు. కమిటీ అధ్యక్షుడు, కమిటీని అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. స్వచ్ఛందంగా మీరు చేస్తున్న ఈ సేవ ఎంతో పుణ్యమని, తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనర్సు,సంపత్ రెడ్డి,పాల సాయిరాం,అరవింద్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,బూపేష్,వరుణ్, ప్రభాకర్ రెడ్డి,గట్టు నర్సింలు,రజనీకాంత్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు అండగా

# హరీశ్ రావు



- తక్షణ సాయంగా ఆర్థిక సాయం,నిత్యావసర సరుకుల పంపిణీ
- కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

**సిద్దిపేట :**

సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో తాళం వేసి ఉన్న ఓ ఇంటిలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హరీశ్ రావు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అంబేద్కర్ నగర్లోని జ్యోతి-రాజు ల ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. ఇంటిలోని బట్టలు, నిత్యవసర వస్తువులు, ఇంటి పైకప్పు తో పాటు దాచుకున్న డబ్బులు కూడా కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. పార్టీ నాయకుల ద్వారా తక్షణ సహాయంగా నగదు అందించడంతో పాటు నిత్యవసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డితో కలిసి నాయకులు పాల సాయిరాం మాట్లాడారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో పక్కనే ఉన్న జాంబవ యూత్ లో ఆశ్రయం పొందుతూన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధైర్య పడవద్దని మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారని వారికి ధైర్యం చెప్పారు. ఆపదలో అండగా నిలిచిన హరీశ్ రావు కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు రాములు, భూపేశ్,జువ్వన కనకరాజు,సాయి ప్రేమ్,రాజు, నరేష్,ఆకాశ్ ఉన్నారు.

# చెట్ల పొదల్లో మృతదేహం లభ్యం

## - మృతుడు దొమ్మాట వాసి గా గుర్తింపు- కొమురవెల్లి ఎస్ఐ రాజుగౌడ్

**కొమురవెల్లి, నవంబర్ 30** కొమురవెల్లి లో ఓ గార్డెన్ పరిసరాలలో శనివారం మృతదేహం లభ్యమయింది. కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు చేర్యాల మండలం దోమ్మాట గ్రామానికి చెందిన పోలోజు ఉపేందర్ (38) గుర్తించామని తెలిపారు. మృతుని భార్య మూడు రోజుల క్రితం తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. అతనికి మూర్ఛ వ్యాధి కూడా ఉంది.

## పేద కుటుంబాల ఆశాజ్యోతి...

# సత్యసాయి ట్రస్ట్

- సత్యసాయి ఆస్పత్రి సేవలు మరింత విస్తరించాలి
- ఆరు రోజుల్లో 18 మంది చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేయడం సంతోషంగా ఉంది
- మరిన్ని చిన్న పిల్లల ప్రాణాలు కాపాడాలి
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు
- కొండపాకలోని సత్యసాయి సంజీవని ఆస్పత్రి సందర్శన
- సత్యసాయి ఆస్పత్రి సేవలపై ప్రశంసల వర్షం







**సిద్దిపేట :**

పేద కుటుంబాల ఆశాజ్యోతి సత్యసాయి ట్రస్టు అని, సత్యసాయి ట్రస్ట్ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఈ సేవలను విస్తరించి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబానికి చేరాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆకాంక్షించారు. ఆరు రోజుల్లో 18 మంది చిన్నారులకు విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించడంతో సత్యసాయి ఆస్పత్రి సేవలపై హరీశ్‌రావు ప్రశంసల వర్షం కురిపించారు. శనివారం కొండ పాకలోని సత్యసాయి సంజీవని ఆస్పత్రిని హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ఉచిత చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్న ఆస్పత్రి సేవలను కొని యాడారు. సత్యసాయి ఆస్పత్రి సేవలను దేశంలోని 10వేల గ్రామాల్లోని చిన్నారులకే కాకుండా, 18 ఇతర దేశాల్లోని పిల్లలకు కూడా అందు బాటులో ఉన్నాయి. గత 12 ఏళ్లలో 33,600 మందికి పైగా చిన్నారులకు సర్జరీలు నిర్వహించారన్నారు. పేద కుటుంబాల ఆవేదనలకు ఈ ఆస్పత్రి ముగింపు పలుకుతున్నదని, అత్యాధునిక పరికరాలు, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నదన్నారు. ప్రభుత్వాలు చేయలేని పనిని సత్యసాయి ట్రస్ట్ ఘనంగా చేసి చూపుతోందన్నారు. మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు మన తెలంగాణలోనూ ఇలాంటి ఆస్పత్రి ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. రూ. మూడు లక్షల నుంచి రూ.పది లక్షల వరకు ఖర్చయ్యే గుండె ఆపరేషన్లను పేద కుటుంబాలకు ఉచితంగా అందించడం గొప్ప సేవ అని అన్నారు. ఇక్కడి వైద్యులు, సిబ్బంది సేవా స్ఫూర్తితో పనిచేస్తున్నారని, సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్‌ను, మధుసూదన సాయిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని చెప్పారు. వారిద్దరి నాయకత్వం వల్లే ఇలాంటి గొప్ప సేవా సంస్థలు సమాజానికి లభిస్తున్నాయన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పిల్లలు గుండె సమస్యలతో జన్మిస్తుంటే, వారిలో కేవలం పది వేల మందికి మాత్రమే అవసరమైన చికిత్స లభిస్తోందని, ఈ పరిస్థితుల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలు మరింత విస్తరించి, చిన్న పిల్లల ప్రాణాలు కాపాడాలని మనసారా కోరుకుంటున్నట్టు చెప్పారు. కేవలం ఆరు రోజుల్లో 18 మంది పిల్లలకు సర్జరీలు పూర్తిచేసి, వారికి పునర్జన్మ ప్రసాదించడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో కోట్ల రూపాయలు సంపాదించే అవకాశాలు ఉన్నప్పటికీ, తమ సేవలను పేద పిల్లల జీవితాలను కాపాడటానికి అంకితమిచ్చిన వైద్యులు నిజమైన దేవదూతలు అని అన్నారు.

# రిటైర్మెంట్ ఉద్యోగానికే తప్ప జీవితానికి కాదు



- జీవితంలో ఉద్యోగం ఒక భాగం మాత్రమే
- హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు
- హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపోలో ఏడీసీ ప్రభాకర్ రెడ్డి పదవి విరమణ
- ఎంపీ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు

**హుస్నాబాద్, నవంబర్ 30**

పదవీ విరమణ ఉద్యోగానికి తప్ప జీవితానికి కాదని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. శని వారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో ఎడిసిగా విధులు నిర్వహిస్తున్న మడప ప్రభాకర్ రెడ్డి (ఎంపీ రెడ్డి) పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. దంపతులను కార్మిక సంఘం నాయకులు థామస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ జీవితంలో ఉద్యోగం ఒక భాగమే తప్ప శాశ్వతం కాదన్నారు. రిటైర్మెంట్ జీవితాన్ని ప్రజాసేవ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వస్తే మనశ్శాంతి కలిగి ప్రజలతో మమేకమై ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ సంఘ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గ్రాండ్ సెలెబ్రేషన్స్ విత్ పేరెంట్స్...






/గోదావరిఖని: మన శ్రీవాణి పాఠశాలలో శనివారం తేది 30వ తారఖున పాఠశా ఆవరణలో గ్రాండ్ సెలబ్రెషన్స్ పేరిట పేరెంట్స్ ఘనంగా స్వాగతం పలికారు. పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకమైన యాక్టివిటిస్ మరియు గేమ్స్లో ప్రతి ఒక పేరెంట్లోని ఇంవాల్వు చేయడం జరిగింది. ఈ వేదికలో పేరెంట్స్ తమ తమ ఆలోచనల్న అభిప్రాయాల్ని స్కూల్ పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంకల్ప శిక్ష ప్రోగ్రామర్ ప్రియ మాట్లాడుతూ పేరెంట్స్ తను యొక్క పిల్లలతో ఎక్కువ సమయాన్ని గడపాలని మరియు వారితో చక్కటి అనుభంధాల్ని ఏర్పరుచుకోవాలని సూచించారు మరియు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెస్, టి.వి, మొబైల్స్ వంటి వాటికి దూరంగా పిల్లలని ఉంచాలని చెప్పారు. ఇక పై స్కూల్ లో సంకల్ప శిక్ష ప్రోగ్రామ్ తో పిల్లలకు వివిధ యాక్టివిటిస్ ద్వారా బాధన అనేది చేయబడుతుంది. దీనిలో భాగంగా కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్ సార్ ప్రిన్సిపల్ శ్రీమతి మానస తమ అనుభవాలు పంచుకున్నారు. కరస్పాండెంట్ లక్ష్మణకుమార్ సార్, ప్రిన్సిపల్ మేడమ్ మానస , సంకల్ప శిక్ష ప్రాంగ్రామర్ ప్రియ , మరియు ఉపాధ్యా - యుని ఉపాధ్యాయులు, పోషకులు అందరు పాల్గొని అందరు విజయవంతం చేసారు.

# సిఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సీతక్క



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రామప్ప టూరిజం కు 73 కోట్ల 47 లక్షల రూపాయలు కేటాయించినందుకు సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. ములుగు నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క, ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్. శనివారం రోజున హైదారాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన స్వగృహం లో కలిసి ములుగు నియోజకవర్గం లోకొత్తగా మల్లం పల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు గాను శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆనాడు టిపిసిసి అధ్యక్షుడి హెూదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి మండలం గా ప్రకటించడం సంతోషకరమనిఅదే విధంగా ములుగు నియోజక వర్గం పర్యాటక ప్రాంత అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వానికి యోనోస్కో గుర్తింపు పొందిన రామప్ప కు73 కోట్ల 47 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అదే విధంగా నిరుపేద కుటుంబాలకు ఐటిడిఎ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి కి అమితమైన ప్రేమ ఉందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ సమావేశం...



భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ కాటారం మండలం అత్యవసర సమావేశం పేట బక్కయ్య అధ్యక్షతన జరగక ముఖ్య అతిథులుగా మంద రవికుమార్ రాష్ట్ర అధ్యక్షులు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర మీద పై విరుచుక పడి,మహాలక్ష్మి పథకం తీసుకురావడం ద్వారా ఆటోలకు గిరాకి పడిపోయి మహిళలు ఆటో ఎక్కడమే మానేశారని తద్వారా ఈరోజు వరకు రాష్ట్రంలో 65 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని వారిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, ఒకరికి ఉపాధి కల్పించాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల రూపాయల బడ్జెట్లో కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 12 వేల రూపాయలు నెలకు ఇవ్వాలని తదితర డిమాండ్ తో సమావేశం కొనసాగింది. అనంతరం కాటారం మండల జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు పేట బక్కయ్య ఉపాధ్యక్షులు మారపాక వెంకట స్వామి ప్రధాన కార్యదర్శి జిల్లాల శంకర్ అధికార ప్రతినిదీ మంతిని మహేష్ కోశాధికారి అంగడి వెంకటేష్ కార్యదర్శులు గద్దల తిరుపతి సంఘం మల్లయ్య సహాయ కార్యదర్శి చీర్ల శ్రీనివాస్లను ఎన్నుకోవడం జరిగింది.

# విద్యార్థులకు పౌష్టికహారం అందించండి

**● మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి**



మొగుళ్లపల్లి, నవంబర్ 30: మండలంలోని ఎంజేపీ పాఠశాలలో భూపాలపల్లి నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి పాఠశాలలోని తరగతి గదులతోపాటు. వంటగదిని కూరగాయల సామాగ్రిని పరిశీలించారు. అనంతరం గండ్ర వెంకట రమణ రెడ్డి ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని పౌష్టికహారం అందించాలని హాస్టల్ లో ఫుడ్ ఫాయిజాన్ కాకుండా నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని. చలి కాలం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వేడి నీటిని సమాకూర్చాలని తద్వారా చర్మ వ్యాధులు రాకుండా నిర్మూలించవచ్చని. ఫుడ్ పాయిజన్ విషయంలో. ఫుడ్ సెప్టి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ. ఫుడ్ సేఫ్టీ అధికారులపైన ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆహారాన్ని క్రమం తప్పకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించాలని మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సీఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**● ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి... ● ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**






/పెద్దపల్లినవంబర్- 30: డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,సిఎం పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. యాంకర్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని , సభా వేదిక పై ఏం మాట్లాడాలో వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభ ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ,బోనస్ వచ్చిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ సాయి కుటుంబానికి ఆర్థిక సహాయం

**- యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ...**



ఖానాపూరం, నవంబర్ 30: ఖానాపురం మండలంలో కొత్తూరు గ్రామానికి చెందిన మిత్రుడు రక్తదాత సాయి ఫోటోగ్రాఫర్ 26 తారీకు రోజున ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. సాయి కుటుంబానికి మా వంతుగా ఆర్థిక సహాయం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) పెరిక కుల సంఘం కొత్తూరు వారి ఆధ్వర్యంలో సాయి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మేమున్నామని మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. వాట్సప్ ద్వారా దాతల సహాయంతో సేకరించిన అమౌంట్ ను , సాయి కుటుంబ సభ్యులకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ పెరిక కుల సంఘం కొత్తూరు వారి ఆధ్వర్యంలో 26,500 రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన పెరిక కులసంఘం కొత్తూరు,వరంగల్ పోలీస్ శాఖ వారికి, నాయొక్క గురువులకు,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాముఅని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం కొత్తూరు సభ్యులు తమ్మిశెట్టి జంపయ్య డాక్టర్ కానుగంటి వెంకటేశ్వర్లు గోపు హరి ,గోపు రమేష్, కానుగంటి సురేష్ కానుగంటి రవి తమ్మిశెట్టి సురేష్ నరెడ్ల రవి తోట చిన్న బిక్షపతి తోటశీను తోటరాజు తోటఅనిల్ తోట శ్రావణ్ గోసుల సతీష్ నాలం రాజు అరే సంపత్ సాయిరాం మహేష్ శ్రీనివాస్ చిరంజీవి ప్రసన్న కుమార్ వహీద్ అహ్మద్ రాకేష్ సుజాత ఓంకారేశ్వరి సుమలత మాధవి రామకృష్ణ కామేశ్వర్ సందీప్ విశ్వనాథ అనిల్ కుమార్ రాజ్ కుమార్ హరీష్ కుమార్ రమేష్ అశోక్ బతుకన్న, నవీన్ కుమార్ సంతోష్ వీరన్న సత్యనారాయణ, రజనీకాంత్, రవీందర్, పోచగౌడ్, ప్రవీణ్, రహీం, నాగరాజు, జోసెఫ్, మల్లికార్జున్, వంశీధర్ రెడ్డి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు స్విమ్మర్ రాజు కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు,

# సన్ఫ్లవర్ బ్రాండ్ అంబాసిడర్గా నటి కీర్తి సురేష్

కరీంనగర్, నవంబర్ 30 : బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ నటి కీర్తి సురేష్ను ఎంపిక చేసినట్లు బంగే ఇండియా వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ వినయ్ శ్రీవాస్తవ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నటి కీర్తి సురేష్ మాట్లాడుతూ మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ తో ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు సంతోషిస్తున్నానని అన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఎడిట్ చేసే అవకాశం ప్రభుత్వం కల్పించాలి



మంథని:సకలజనులహితం ప్రగతిపథం ప్రజా ప్రభుత్వం పేరిట రేవంత్ సర్కార్ ఎంతో ఆర్భాటంగా సకల జనుల సర్వేని అయితే నిర్వహించినది కానీ తదుపరి చాలా మంది ప్రజలు అర్హత ఉండి ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్జీ చేసుకుని ఉన్నారో,డాటా ఎంట్రీలో జరిగిన తప్పిదాల మూలంగా సిబ్బంది చేసిన తప్పుల మూలంగా ఎంతో మంది నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అనర్హులని ఆయా గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో సిబ్బంది చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే త్వరితగతిన ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన వెబ్ సైట్ని పునరుద్ధరించి ఎడిట్ ఆప్షన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు తగిన రీతిలో ఆలోచన చేసి సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా చొరువ చూపాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిది పోతర వేణి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# గాన రత్న గాన కోకిల అవార్డుకు ఎంపిక



మంథని: మంథని పట్టణంలో శనివారం నాడు మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఘంటసాల 103వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ప్రముఖ గాయకులు సర్వ చిన్నబాపు, వనమలై అరుణ దేవి లకు గాన రత్న,గాన కోకిల బిరుదులను ఇస్తూ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు మాచిడి రవితేజ గౌడ్,జవహర్ కుమారి దంపతులు ఘంటసాల జయంతి అవార్డుల పురస్కారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల కొండపాక సత్య ప్రకాష్,బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణలు పాల్గొన్నారు.

# నూతన పట్టణ బ్యాటరీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్ది విజయ్ భాస్కర్...

కరీంనగర్,నవంబర్ 30 : కరీంనగర్ కోతి రాంపూర్ లో ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అసోసియేషన్ అధ్యక్షులుగా పెద్ది విజయభాస్కర్ ఉపాధ్యక్షులుగా కంకణాల అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కట్ట శ్రీనివాస్ దర్శనాల కృష్ణ కార్యదర్శిగా అప్రోచ్ కాజా పాషా మోయిన్ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య సలహాదారులుగా రేగళ్ల నగేష్ ముఖ్య కార్యదర్శి రూపేష్ రమేష్ ఇమ్రాన్ జాకీర్ ఖాన్ యాకూబ్ ఓదెలు శ్రీనివాస్ అమీర్ ఖాన్ గార్లను కరీంనగర్ బ్యాటరీ షాప్ ఓనర్స్ (30)



# అంధకారంలో టేకుమట్ల మండల కేంద్రం

● హెచ్‌పి పెట్రోల్ బంక్ నుండి పోచమ్మ దేవాలయం వరకు గాఢ అంధకారం ● ప్రమాదాలు జరిగే అవకాశం ● పట్టించుకోని అధికారులు..




**టేకుమట్ల, నవంబర్ 30:** టేకుమట్ల మండల కేంద్రంనుండి ఆశీరెడ్డిపల్లి గ్రామం వైపు వెళ్లే దారిలో హెచ్ పి బంక్ నుండి పోచమ్మ దేవాలయం వరకు వీధి లైట్స్ లేక ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైన్స్ షాప్ ల ముందు మందుబాబులు ఇష్టానుసారం వాహనాలు నిలిపి ఉంచడం మరియు మద్యం సెవించిన వాళ్లు మత్తులో ఇష్టానుసారం వాహనాలు నడపటం అక్కడ ఉన్న రద్దీ మూల ంగా చీకటిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్న వైన్స్ యాజమాన్యం మరియు గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.నిబంధనల ప్రకారం ప్రతి స్థంభానికి వీధి లైట్స్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, వీధి లైట్స్ లేక కటిక చీకటిలో భయభ్రాంతులకు గురి అవుతూ ప్రజలు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి మండల కేంద్రంలో దాపురించింది.ఇకనైనా వైన్స్ యాజమాన్యం,గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి లైట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ నగరాన్ని ఏడ్యూకేషనల్ హాబ్‌గా తీర్చిదిద్దుతాం

● కాకతీయ యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉంది ● సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే కోచ్ ఫ్యాక్టరీ, మామునూర్ ఎయిర్ పోర్ట్ కల సాకారం ● కాకతీయ యూనివర్సిటీలో సమస్యల పరిష్కారం, అభివృద్ధి పై యూనివర్సిటీ అధికారులతో సమావేశం ● కాకతీయ యూనివర్సిటీ భూముల సంరక్షణ, అభివృద్ధి పై సమగ్ర డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలి ● డిసెంబర్ 23న మరోసారి సమావేశం నిర్వహిస్తాం..




**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30 :** వరంగల్ నగరాన్ని ఏడ్యూకేషనల్ హాబ్ గా మార్చాలనే లక్ష్యంతో కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళన చేపట్టెందుకు ప్రయత్నిస్తు న్నామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి, సమస్యల పరిస్కారం, మౌలిక వసతుల కల్పన వంటి అంశాల పై యూనివర్సిటీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఎమ్మెల్యేలతో కలిసి ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధికి రూ. 4వేల 500 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, కాకతీయ యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధి పై ఒక డిపిఆర్ రెడీ చేస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ భూముల కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యూనివర్సిటీలో మహిళల హాస్టల్స్, డైనింగ్ హాల్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. 28సార్లు ఢిల్లీకి వెళ్లారు 28 రూపాయలు కూడా తీసుకురాలేదని కేటీఆర్ అంటున్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 45 వేల కోట్ల కేంద్ర నిధులు తీసుకొచ్చారు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వరంగల్ అభివృద్ధి వేగంగా జరుగుతోందని స్పష్టం చేశారు. 2025 ఆగస్టు వరకు కోచ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి అవుతాయని, అలాగే రెండేళ్లలో ఎయిర్పోర్టు పనులు కూడా పూర్తవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్టర్ మల్లారెడ్డి, పలు విభాగాల అధిపతులు, ఈసీ మెబర్లు, పాల్గొన్నారు.

# కాజ్ వే బ్రిడ్జి రవాణాకు వీలుగా తాత్కాలిక మరమ్మతులు



**రామడుగు, నవంబర్ 30 :** రామడుగు మండల కేంద్రం నుండి తాటి వనం నుంచి షానగర్ వెళ్లడానికి ఉన్న కాజ్ వే బ్రిడ్జి గత వర్షాకాలం తీవ్ర వరదలు వచ్చి కూలిపోయింది. దీంతో తాటివనానికి వెళ్లే గౌడ కులస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల అనుసారం శనివారం కాజ్ వే పై దెబ్బతిన్నచోట మొరం పోయించి రవాణాకు వీలుగా తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సత్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరివేని తిరుమల తిరుపతి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ వైస్ ఎంపీపీ పురెళ్ళ గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శ్రీనివాస్,పొన్నం మల్లేశం, వడ్లూరి రవీంద్ర చారి గౌడ సంఘం అధ్యక్షుడు గోనేపల్లి రాజయ్య, డైరెక్టర్లు గుర్రం శ్రీకాంత్ గౌడ్, పూరెళ్ల మనోజ్ కుమార్, బత్తిని లక్ష్మణ్ బత్తిని విజయ్ పూరెల్ల శ్రీకాంత్ గౌడ్,

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పక అమలు చేస్తుంది

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




**చిట్యాల, నవంబర్ 30:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం మండలంలోని నైన్పాక గ్రామంలో కోటి పది లక్షలతో నూతనంగా నిర్మించిన 33/ 11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, ఒడితల గ్రామంలో నూతనంగా నిర్మించ బోతున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన, ప్రారంభోత్సం చేశారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ నైన్ పాక సబ్ స్టేషన్ లో మొత్తం మూడు ఫీడర్లు నైన్పాక, చైన్పాక, వరుకోల్పల్లి కి నిరంతర విద్యుత్ సౌకర్యం అందుతుందని, కోతలు లేని నాణ్యమైన విద్యుత్ను అందించడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఐదు గ్యారంటీలు చేరాయి మిగతా ఒకటి కూడా నెరవేరుస్తాం రుణమాఫీ రెండు లక్షలు పూర్తిస్థాయిలో త్వరలోనే చేస్తామని రైతులకు తెలిపారు. మహిళలకు 2500 రానున్న రోజుల్లో ఆరులైన మహిళలకు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కరెంట్ అధికారులు ఎస్సీ మట్సార్ నాయక్, స్థానిక ఏ ఈ శ్రీధర్, అధికారులు సిబ్బంది, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య . కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, , చిలుకల రాయ కొమురు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, ఓరం సమ్మయ్య, కామిడీ రత్నాకర్ రెడ్డి, నక్క భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర మల్లేష్ గౌడ్ గజ్జి మన్యం శ్రీనివాసరావు .కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిట్ స్నాతకోత్సవ వేడుకలు



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30:** వరంగల్ ఎన్ఐటి లో 22వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం వరంగల్ ఎన్ఐటి 22వ స్నాతకోత్సవానికి డి ఆర్ డి ఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ ముఖ్య అతిథిగా హాజరైనారు. 1875 మంది విద్యార్థులకు డిగ్రీలు, 11 మంది విద్యార్థులు బంగారు పతకాలు, ఉత్తమ పి హెచ్ డి థీసిస్, పిజీ అవార్డులు అంద చేశారు. డాక్టర్ సమీర్ కామత్ ఇన్‌స్టిట్యూట్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శనివారం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో 22వ స్నాతకోత్సవం నిర్వహించారు. సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి, డి ఆర్ డి ఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ 22వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ గీతం అనంతరం వరంగల్ ఎన్ఐటీ చైర్‌పర్సన్, డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కాన్వొకేషన్‌ను ప్రారంభించి కాన్వొకేషన్ నివేదికను సమర్పించారు. ఈ కాన్వొకేషన్‌లో 1875 విద్యార్థులు పట్టాలు అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. "కాన్వకేషన్ అనేది గ్రాడ్యుయేషన్ విద్యార్థులు, తల్లిదండ్రుల కలలు కనే కార్యక్రమమని, గ్రాడ్యుయేషన్ విద్యార్థులు సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించడం ద్వారా మన పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రభావవంతమైన పరిశోధనలను , ప్రోత్సహించేందుకు ఇన్‌స్టిట్యూట్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రవేశపెట్టింది. ఈ ఏడాది నలుగురు అధ్యాపకులకు పరిశోధనా విశిష్ట పురస్కారాలు లభించాయి. విధుల నిర్వహణలో నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది అవార్డులను ప్రవేశపెట్టింది. ఈ విద్యా సంవత్సరం నుండి, పీజీ, పి హెచ్ డి విద్యార్థులకు ఉత్తమ థీసిస్ అవార్డులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇన్స్టిట్యూట్ 54.72 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లు, 4.19 కోట్ల విలువైన కన్సల్టింగ్ గ్రాంట్‌లను పొందింది. గ్రాంట్లు అందించడం, పరిశ్రమలతో సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా స్టార్టప్‌లను ప్రారంభించేందుకు అధ్యాపకులు, విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 300 కంపెనీలు క్యాంపస్‌ని సందర్శించాయి. గతేడాది అత్యధికంగా 88 లక్షల ప్యాకేజీ అందించారు. సమర్థవంతమైన పాలన కోసం వరంగల్ ఎన్ ఐ టి గత ఏడాది నవంబర్ లో ఇ-ఆఫీస్ విధానాన్ని ప్రవేశ పెట్టింది. పూర్వ విద్యార్థుల ఉదార సహకారంతో 2.3 కోట్ల ఎండోమెంట్ ఫండ్ స్థాపించబడింది. డా. సమీర్ వి కామత్ స్నాతకోత్సవ గ్రాడ్యుయేట్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలలో ఒకదాని నుండి గ్రాడ్యుయేట్ అవటం మీ అదృష్టం. దేశ నిర్మాణానికి సహకరించే బాధ్యత కూడా మీపైన ఎక్కువగా ఉంటుంది. వరంగల్ నిట్ పూర్వ విద్యార్థులు డి ఆర్ డి ఓ తో సహా ప్రపంచవ్యాప్తంగా విభిన్న పాత్రలకు సహకరిస్తున్నారు. నిజానికి, డి ఆర్ డి ఓ లో నా మొదటి బాస్ వరంగల్ నిట్ పూర్వ విద్యార్థి. ఆయన మార్గదర్శకత్వం వల్లే నేను ఇంతగా ఎదిగాను. మీ విద్యాభ్యాసం ఈ రోజుతో ముగియదు. నేర్చుకోవడం ఎప్పుడూ ముగియదు. మీరు మీ కార్యాలయంలోకి ప్రవేశించి నప్పుడు, ఎల్లప్పుడూ జ్ఞానం కోసం ఆకలితో ఉండండని, మీరు విజయం సాధించాలనుకుంటే, మీ నైపుణ్యాలను నిరంతరం నేర్చుకోవాలి అన్నారు. మీరు ఆనందించే పనిని మీరు గ్రహిస్తే, మీరు బాగా పని చేసే అవకాశం ఉంది. 1958లో డి ఆర్ డి ఓ ఏర్పడింది, ఇది రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క ఆర్ అండ్ డి విభాగం, క్షిపణి సాంకేతికత విషయానికి వస్తే ఒక దేశం గా మనం ప్రపంచంలోని అగ్రగామిగా ఉన్నాము. దేశవ్యాప్తంగా 15 విద్యాసంస్థల్లో 15 డి ఆర్ డి ఓ అకడమిక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ప్రారంభించాము.మీరు సవాలు చేసే పాత్రను ఎంచుకున్నప్పుడు ప్రత్యేకంగా ధైర్యంగా ఉండండి. గ్రాడ్యుయేట్‌లను, పతక విజేతలను ఆయన అభినందించి ప్రసంగాన్ని ముగించారు. ఈ సంవత్సరం కాన్వొకేషన్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌కి చెందిన మంజిమా కర్మాకర్ ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. మనీషా వర్షిణీ, ఎంసిఏ, అన్ని పిజీ ప్రోగ్రా మ్‌లలో టాపర్‌గా నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నారు. కెమిస్ట్రీ లో అరుణ్ కుమార్ ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్‌కి రోల్ ఆఫ్ ఆనర్‌ను అందుకున్నారు.



# దత్తత అనేది ఒక వరం: జిల్లా సంక్షేమ అధికారి



**కరీంనగర్ టౌన్, నవంబర్ 30:** దత్తత అనేది ఒక వరమని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. అంతర్జాతీయ దత్తత మాసంను పురస్కరించుకుని కరీంనగర్ లోని శిశుగృహలో దత్తత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దత్తత తీసుకున్న తలిదండ్రులు, దరఖాస్తు చేసుకున్న దంపతులు కార్యక్రమానికి హాజరయ్యారు. దత్తత తీసుకోవాలనుకునే వారు కార వెబ్సైటులో దరఖాస్తు చేసుకుని చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సరస్వతి అన్నారు. దత్తతకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

# మృతి చెందిన చుంచు వీరలక్ష్మికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**హసన్‌పర్తి, నవంబర్ 30 :** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని దేవన్నపేట లో చుంచు



వీరలక్ష్మి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన బి ఆర్ ఎస్ నాయకులు పలువురు ఈ కుటుంబాన్ని పరామర్శించి చుంచు వీరలక్ష్మికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వీరిలో మండల అధ్యక్షుడు బండి రజనీ, పంజాల భూపాల్ గౌడ్, చుంచు రవి, చుంచు విజేందర్, మేకల సుధన్, సూరం వాసుదేవ రెడ్డి, దామెర సాగర్, నందిపాక మొగిలి, చుంచు అశోక్, పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయిలో నైన్ పాక విద్యార్థులు..

**చిట్యాల, నవంబర్ 30:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో ఉన్నత



పాఠశాలలో, ఏడవ తరగతి చదువుతున్న, దొంతుల సనత్ సూర్య అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికై మంచిర్యాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు వెళ్తున్నాడు. నిన్న జరిగిన గణిత టాలెంట్ పోటీలలో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ధనలక్ష్మి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో ఎంపికై జిల్లా స్థాయికి వెళ్తున్నది. నిన్న జరిగిన జిల్లాస్థాయి వంటల పోటీలలో నైన్ పాక పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజన వంటల మహిళా గ్రూపు ప్రథమ స్థానాన్ని గెలుపొందడం ఆనందదాయకం. వీరందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రావుల ఊర్మిల సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30:** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి బొక్కలగూడెం గ్రామానికి చెందిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తల్లి కుల్ల అరుణ ఆరోగ్య అవసరాల కోసం రూ. 1 లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, ఖీమానాయక్, కొండేటి బాలకృష్ణ, మరుపట్ల సాయికుమార్ ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజాబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అడిలైడ్ టెస్టు ముంగిట ఆస్ట్రేలియాకి గట్టి ఎదురుదెబ్బ.. టీమిండియాకి ఊరట

భారత్‌తో అడిలైడ్ టెస్టు ముంగిట ఆస్ట్రేలియా జట్టుకి గట్టి ఎదురుదెబ్బ తగలింది. డిసెంబరు 6 నుంచి డే/నైట్ టెస్టు రూపంలో అడిలైడ్ వేదికగా పింక్ బాల్‌తో రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభంకానుండగా.. ఈ మ్యాచ్‌కి ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ దూరమయ్యాడు. పెర్త్‌లో విరాట్ కోహ్లీతో పాటు మొత్తం 5 వికెట్లు పడగొట్టిన జోష్ హేజిల్‌వుడ్‌కి గాయమైంది. దాంతో అతని స్థానంలో టీమ్‌లోకి ఫాస్ట్ బౌలర్ సీన్ అబాట్‌ని ఆస్ట్రేలియా తీసుకుంది. అలానే డొగ్గేట్‌ని కూడా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జట్టుతో చేర్చింది.



ఎక్స్‌ట్రా బౌన్స్‌తో వికెట్లుడే/నైట్ పింక్ బాల్ టెస్టులో హేజిల్‌వుడ్‌కి మంచి రికార్డ్ ఉంది. 2020లో భారత్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో 8 వికెట్లు పడగొట్టిన జోష్ హేజిల్‌వుడ్.. ఒంటిచేత్తో ఆస్ట్రేలియా టీమ్‌ను గెలిపించాడు.దాంతో.. అడిలైడ్ టెస్టులో అతనితో ఎక్కువ ప్రమాదం పొంచి ఉందని మాజీలు హెచ్చరిస్తూ వచ్చారు. జోష్ హేజిల్‌వుడ్ తన ఎత్తుని వినియోగించుకుంటూ.. అదనపు బౌన్స్ రాబట్టడంలో ఎక్స్‌పర్ట్. పెర్త్ టెస్టులో విరాట్ కోహ్లీని కూడా ఆ ఎక్స్‌ట్రా బౌన్స్‌తోనే హేజిల్‌వుడ్ పడగొట్టాడు. దాంతో అడిలైడ్ టెస్టుకి హేజిల్‌వుడ్ దూరమవడం.. ఆస్ట్రేలియాకి పెద్ద లోటుగా చెప్పొచ్చు.10 ఏళ్లలో ఫస్ట్ టైమ్‌వాస్తవానికి ఫాస్ట్ బౌలర్ అయినప్పటికీ.. హేజిల్‌వుడ్ మెరుగ్గా ఫిట్‌నెస్‌ను మెయింటేన్ చేస్తుంటాడు. అతను గాయపడటం చాలా అరుదు. 2014లో ఆస్ట్రేలియా టీమ్‌లోకి అరంగేట్రం చేసిన ఈ పేసర్.. స్వదేశంలో గాయం కారణంగా ఒక టెస్టు మ్యాచ్‌కి దూరమవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2021లో ఆఖరిగా ఈ 33 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ గాయపడ్డాడు.భారత్‌తో పెర్త్ టెస్టులో మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ ఇబ్బంది పడుతున్న వేళ.. జోష్ హేజిల్‌వుడ్ వరుసగా వికెట్లు తీసి భారత్ జట్టుని 150 పరుగులకి ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. పరుగుల్ని అడ్డుకట్ట వేయడంలో కూడా హేజిల్‌వుడ్ ఎక్స్‌పర్ట్. ఇప్పటి వరకూ హేజిల్‌వుడ్ 71 టెస్టులు ఆడగా.. అతని బౌలింగ్ ఎకానమీ 2.77గానే ఉండటం గమనార్హం.మిగిలిన ఇద్దరు ఎవరు?పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్‌లకి జోడీగా మరో ఇద్దరు పేసర్లు ఇప్పుడు అడిలైడ్ టెస్టు కోసం ఆస్ట్రేలియాకి కావాలి. మిచెల్ మార్ష్ కూడా ఫిట్‌గా లేకపోవడంతో అతని స్థానంలో ఆల్‌రౌండర్ బ్యూ వెబ్‌స్టర్‌ను ఇప్పటికే టీమ్‌లోకి తీసుకున్నారు. అలానే హేజిల్‌వుడ్ స్థానంలో సీన్ అబాట్ కూడా వచ్చాడు. దాంతో ఈ ఇద్దరినీ ఆడిస్తారా? లేదా మరో ప్రత్యామ్నాయం ఏమైనా చూస్తారా? అనేది చూడాలి.డిసెంబరు 6న అడిలైడ్ టెస్టు ప్రారంభంకానుండటంతో.. హేజిల్‌వుడ్ గాయాన్ని ఆస్ట్రేలియా టీమ్ వైద్య బృందం పరిశీలిస్తోందట. హేజిల్‌వుడ్‌కి నడుము కింది భాగంలో నొప్పి వచ్చినట్లు చెప్తున్న ఆస్ట్రేలియా.. గాయం తీవ్రత గురించి మాత్రం వెల్లడించట్లేదు. కేవలం రెస్ట్ ఇవ్వాలని వైద్యులు సూచించినట్లు చెప్పుకొస్తోంది. ఒకవేళ సర్జరీ అవసరమైతే.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మొత్తానికీ హేజిల్‌వుడ్ దూరమయ్యే ప్రమాదం ఉంది.

# భారత్ ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడల్‌కే తలూపిన పాకిస్థాన్.. వార్నింగ్‌తో దారికొచ్చిన దాయాది

ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీపై తెగే వరకూ లాగుతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అల్టిమేటం జారీ చేయడంతో దారికొచ్చింది. టోర్నీ ఆతిథ్య హక్కులు ప్రస్తుతం పాక్ వద్ద ఉండగా.. మెగా టోర్నీని పాక్ గడ్డపై నిర్వహించాలని పీసీబీ పట్టుబట్టింది. కానీ.. భద్రతా కారణాలతో పాక్ గడ్డపైకి భారత్ జట్టుని పంపేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఒప్పుకోలేదు.మూడు ఆప్షన్స్‌దాంతో బీసీసీఐ రిక్వెస్ట్ మూడు ప్రత్యామ్నాయ మార్గాలను పీసీబీ ముందు ఐసీసీ ఉంచింది.1. హైబ్రిడ్ పద్ధతిలో టోర్నీలోని మెజారీ మ్యాచ్‌లను పాకిస్థాన్ గడ్డపై నిర్వహించి.. భారత్ జట్టు ఆడే మ్యాచ్‌లను మాత్రం తటస్థ వేదికల్లో నిర్వహించడం.2. ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తాన్ని పాకిస్థాన్ నుంచి తరలించి.. తటస్థ వేదికపై నిర్వహించడం. (శ్రీలంక, యూఏఈ దేశాలు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే.. ఆతిథ్య హక్కులు మాత్రం పాక్ చేతిలోనే ఉంటాయి.)3. పాక్ గడ్డపైకి వచ్చేందుకు ఇష్టపడని భారత్‌ను టోర్నీ నుంచి తప్పించి.. మిగిలిన జట్లతో పాక్‌లోనే టోర్నీని నిర్వహించడం.ఐసీసీ అల్టిమేటం జారీకానీ.. భారత్ జట్టుని ఎలాగైనా తమ దేశానికి రప్పించాలని కుట్ర చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ మూడింటికీ తొలుత ఒప్పుకోలేదు. దాంతో ఐసీసీ అల్టిమేటం జారీ చేస్తూ.. ఏదో ఒకదాన్ని అంగీకరించాలని లేదంటే టోర్నీ మొత్తాన్ని మరో దేశానికి తరలించేస్తామని తేల్చి చెప్పేసింది.



దాంతో పీసీబీ వెనక్కి తగ్గక తప్పలేదు.బీసీసీఐ మాత్రం హైబ్రిడ్ పద్ధతిలో టోర్నీని నిర్వహిస్తేనే ఆడతామని.. పాకిస్థాన్ గడ్డపైకి వెళ్లే అవకాశమే లేదని ఐసీసీ ముందు తేల్చి చెప్పేసింది. బీసీసీఐని ఎదిరించి.. పాక్‌కి మద్దతుగా ఐసీసీ నిలిచే పరిస్థితి లేదు. అలానే భారత్‌ని తప్పించి ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీ నిర్వహిస్తే కోట్ల రూపాయల్ని నష్టపోవాల్సి వస్తుంది. పాకిస్థాన్ కూడా రూ.296 కోట్లని నష్టపోవాల్సి వస్తుంది.ఓవరాల్‌గా ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీ సాఫీగా సాగిపోవాలంటే హైబ్రిడ్ పద్ధతి మినహా ఐసీసీ, పీసీబీ వద్ద మరో ఆప్షన్ లేకుండా పోయింది. దాంతో.. హైబ్రిడ్ పద్ధతికే శనివారం పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ అంగీకరించారు.భారత్ మ్యాచ్‌లకి దుబాయ్ ఆతిథ్యంపాకిస్థాన్ హైబ్రిడ్ పద్ధతికి ఓకే చెప్పడంతో.. భారత్ జట్టు ఆడే మ్యాచ్‌లన్నింటికీ దుబాయ్ ఆతిథ్యం ఇవ్వనుంది.ఒకవేళ భారత్ జట్టు సెమీ ఫైనల్, ఫైనల్‌కి అర్హత సాధిస్తే.. ఈ రెండూ దుబాయ్‌లోనే జరుగుతాయి

# నేడు భారత్ వర్సెస్ పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ - బరిలో ఐపీఎల్ ప్లేయర్లు ఫ్రీగా ఎక్కడ చూడాలంటే?



అండర్ 19 ఆసియా కప్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌ను సోనీ లివ్ ఓటీటీలో చూడొచ్చు. అండర్ 19 ఆసియా కప్ వన్డే ఫార్మెట్‌లో జరుగుతోంది.వైభవ్ సూర్యవంశీ...ఇండియా పాకిస్థాన్ మ్యాచ్‌కు టీమిండియా ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవబోతున్నాడు. పదమూడేళ్ల యంగ్ క్రికెటర్ ఇటీవల ఐపీఎల్ 2025 మెగా వేలంలో కోటి పది లక్షలకు అమ్ముడుపోయాడు. అతడిని రాజస్థాన్ రాయల్స్ టీమ్ సొంతం చేసుకున్నది. ఐపీఎల్ వేలంలో క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో అతడు ఎలా ఆడుతాడన్నది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న అతి పిన్న వయస్కుడిగా వైభవ్ రికార్డ్ క్రియేట్ చేశాడు.వైభవ్‌తో పాటుగా...వైభవ్ సూర్యవంశీతో పాటు అండర్ 19 ఆసియా కప్ టీమ్‌లోని ఆంద్రే సిద్ధార్థ్, కుమారప్ప కార్తికేయ కూడా ఇటీవలే ఐపీఎల్ వేలంలో అమ్ముడుపోయారు. ఆంద్రే సిద్ధార్థ్‌ను 30 లక్షలకు చెన్నై సూపర్ కింగ్స్ కొన్నది. కుమారప్ప కార్తికేయ రాజస్తాన్ రాయల్స్ తరఫున బరిలో దిగనున్నాడు. 30 లక్షల బేస్ ధరకు అతడిని రాజస్థాన్ తీసుకుంది. ఆసియా కప్‌లో సత్తా చాటి ఐపీఎల్‌లో తుది జట్టులో స్థానం దక్కించుకోవాలని ఈ ముగ్గురు క్రికెటర్లు భావిస్తోన్నారు. వేలంలో నిరాశే...అండర్ 19 టీమ్ కెప్టెన్ మహ్మద్ అమన్, హార్దిక్ రాజ్, ఆయూష్ మహాత్రేతో పాటు మిగిలిన ప్లేయర్లు అన్‌క్యాప్డ్ కోటాలో ఐపీఎల్ వేలంలో నిలిచారు. కానీ వారిని ఏ జట్టు తీసుకోలేదు.ఒకే గ్రూప్‌లో ఇండియా, పాకిస్థాన్...ండర్ 19 ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. గ్రూప్ ఏలో శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్, నేపాల్ ఉండగా...గ్రూప్ బీలో ఇండియా, పాకిస్థాన్, జపాన్, యూఏఈ ఉన్నాయి. అండర్ 19 ఆసియా కప్‌లో టీమిండియా టైటిల్ ఫేవరేట్‌గా బరిలో దిగుతోంది.టీమిండియా జట్టు ఇదే...మహ్మద్ అమన్, హర్వాన్ష్ సింగ్, హార్దిక్ రాజ్, వైభవ్ సూర్యవంశీ, ప్రణవ్ పత్, కార్తికేయ, ఆయూష్ మహాత్రే, సమర్థ్ నాగరాజ్, నిఖిల్ కుమార్, యుధాజీత్ గుహా, చేతన్ శర్మ, కిరణ్, అనురాగ్ కవాడే, ఆంద్రే సిద్ధార్థ్, మహ్మద్ ఎన్నాన్పాకిస్థాన్ టీమ్ ఇదే...సాద్ బేగ్, మహ్మద్ తయ్యబ్ ఆరిఫ్, షాజియాబ్ ఖాన్, హరూన్ హర్షద్, అలీ రెజా, అహ్మద్ హుస్సైన్, రయిజుల్లా, ఉస్మాన్ ఖాన్, అహ్మద్ సుభాన్, ఫహామ్ ఉల్ హక్, హుజైఫా, ఉమర్ జైబ్, అహ్మద్ అహ్మద్, నవీద్ అహ్మద్ ఖాన్.

# హైబ్రిడ్ మోడల్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ పాక్ ఓకే..! కానీ షరతులు వర్తిస్తాయంటున్న పీసీబీ..!

ఐసీసీ సూచనలు మేరకు ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ సిద్ధమైనట్లు తెలుస్తున్నది. ఆ దేశంలో కొనసాగుతున్న ఆందోళన హక్కుల విషయంలో పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ.. ఐసీసీకి షరతులు విధించినట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చేందుకు హైబ్రిడ్ మోడల్ మాత్రమే ఆచరణీయమైన పరిష్కారమని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%)కి అంతర్జాతీయ క్రికెట్ మండలి తెలిపింది. ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని టీమిండియా స్పష్టం చేసింది. ఈ



క్రమంలో హైబ్రీడ్ మోడల్‌ను ప్రతిపాదించింది. 29న వర్చువల్‌గా జరిగిన సమావేశంలో టోర్నీపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ క్రమంలోనే పాక్ రాజీకి వచ్చినట్లు తెలుస్తున్నది.నవంబర్ 2021లో ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆతిథ్య హక్కులను పాకిస్తాన్ పొందింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఈవెంట్‌కు సన్నాహకంగా పీసీబీ మూడు స్టేడియాలను పునరుద్ధరించడం మొదలుపెట్టింది. భారత ప్రభుత్వం తమ జట్టును పాకిస్తాన్‌కు పంపేందుకు నిరాకరించింది. అయితే, గ్రూప్ దశలు, జరుగుతాయి.

# గూగుల్, యూట్యూబ్ వంటి ప్రపంచంలో 10 అగ్రగామి టెక్ సంస్థలకు సీఈఓలుగా ఉన్న భారతీయులు

ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద కంపెనీల నిర్వహణ ఇప్పుడు భారతీ సంతతి వ్యక్తుల చేతుల్లో ఉంది. సిలికాన్ వ్యాలీ టెక్ దిగ్గజాల నుంచి హెల్త్ కేర్, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లోని కీలక సంస్థల వరకు భారతీయ ప్రతిభావంతులు ప్రపంచ వ్యాపారాల దిశను రూపొందిస్తున్నారు. భారత సంతతి సీఈఓలు ఇప్పుడు ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించే కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారు. వారి గురించి ఇక్కడ తెలుసుకుందాం..1. సుందర్ పిచాయ్ - గూగుల్ ఆల్ఫాబెట్‌గూగుల్, దాని మాతృ సంస్థ ఆల్ఫాబెట్ రెండింటికీ సిఇఒగా, సుందర్ పిచాయ్ ఉన్నారు. సుందర్ పిచాయ్ ఇప్పుడు టెక్ ప్రపంచంలో అత్యంత గుర్తింపు పొందిన వ్యక్తులలో ఒకరు. గూగుల్ లో సుందర్ పిచాయ్ ప్రయాణం 2004లో గూగుల టూల్ బార్ లో పనిచేయడంతో ప్రారంభమై చివరికి క్రోమ్, ఆండ్రాయిడ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఐఐటీ ఖరగ్ పూర్, స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ, వార్టన్ స్కూల్ లలో సుందర్ పిచాయ్ విద్యను అభ్యసించారు.2. సత్య నాదెళ్ల - మైక్రోసాఫ్ట్‌సత్య నాదెళ్ల 1992 లో మైక్రోసాఫ్ట్ కంపెనీలో చేరిన తరువాత 2014 లో మైక్రోసాఫ్ట్ సిఇఒ అయ్యారు. క్లౌడ్ అండ్ ఎంటర్ప్రైజ్ విభాగానికి అతని నాయకత్వం క్లౌడ్ కంప్యూటింగ్ వైపు మైక్రోసాఫ్ట్ ను వేగంగా ముందుకు తీసుకువెళ్లడంలో సహాయపడింది. హైదరాబాద్ కు చెందిన సత్య నాదెళ్ల కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ చేయడానికి ముందు విస్కాన్సిన్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ లో పట్టా పొందారు.3. నీల్ మోహన్ - యూట్యూబ్‌గూగుల్ లో దశాబ్దం పైగా పని చేసిన నీల్ మోహన్.. ఆ తరువాత ఇప్పుడు యూట్యూబ్‌ాయకత్వం వహిస్తున్నారు. యూట్యూబ్ లో అతడు డిస్ప్లే అండ్ వీడియో అడ్వర్టైజింగ్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. భారతదేశంలో జన్మించిన మోహన్ తరువాత అమెరికాకు వెళ్లి, అక్కడ స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పట్టాను పొందారు. ఇది టెక్ రంగంలో తన విజయవంతమైన కెరీర్ కు వేదికను ఏర్పాటు చేసింది.4. శంతను నారాయణ్ -




అడోబ్‌శంతను నారాయణ్ 1998 లో ఇంజనీరింగ్ టెక్నాలజీ గ్రూప్ వీపీ గా అడోబ్ కంపెనీలో చేరాడు. ఆ తరువాత అంచెలంచెలుగా అడోబ్ సిఇఒ అయ్యారు. నారాయణ్ గతంలో ఆపిల్ సిలికాన్ గ్రాఫిక్స్ లో పనిచేశాడు. అతని నాయకత్వం అడోబ్ ను సృజనాత్మక సాఫ్ట్ వేర్ లో ఒక పవర్ హౌస్ గా మార్చింది. అమెరికాలో విద్యాభ్యాసం కొనసాగించడానికి ముందు భారతదేశంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేశాడు.5. అజయ్ బంగా - ప్రెసిడెంట్, వరల్డ్ బ్యాంక్‌అజయ్ బంగా మాస్టర్ కార్డ్ కు సిఇఒగా నాయకత్వం వహించారు. ఇప్పుడు ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ పదవిని నిర్వహిస్తున్నారు. అతని కెరీర్ నెస్లే ఇండియాలో ప్రారంభమైంది. అతను సిటీగ్రూప్, మాస్టర్ కార్డ్ లలో నాయకత్వ పాత్రలలో పనిచేశాడు.

# కాంటాక్ట్ సేవ్ చేయకుండానే వాట్సాప్ లో మెసేజెస్ పంపడానికి ఐదు మార్గాలు

టెక్స్ట్ మెసేజ్ లు, ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లను షేర్ చేసుకునేందుకు వీలుగా ప్రపంచవ్యాప్తంగా పాపులర్ మెసేజింగ్ ప్లాట్ ఫామ్ గా వాట్సాప్ మారింది. అయితే, చాలా మంది వినియోగదారులు వాట్సాప్ సందేశాన్ని పంపడానికి వారి ఫోన్ లో కాంటాక్ట్ ను సేవ్ చేయడానికి ఇష్టపడకపోవచ్చు. అదృష్టవశాత్తూ, నంబర్ సేవ్ చేయకుండా సందేశాలను పంపడానికి అనేక పద్ధతులు ఉన్నాయి. అలా చేయడానికి ఇక్కడ ఐదు మార్గాలు ఉన్నాయి.1: వాట్సాప్ బిల్ట్-ఇన్ ఫీచర్లను ఉపయోగించడం:ఈ పద్ధతి కాంటాక్ట్ సేవ్ చేయకుండానే వాట్సాప్ సందేశాన్ని పంపడానికి వీలు కల్పిస్తుంది.మీ ఫోన్ లో వాట్సప్ యాప్ ఓపెన్ చేయండి.మీరు మెసేజ్ చేయాలనుకుంటున్న వ్యక్తి ఫోన్ నంబర్ ను కాపీ చేయండి."కొత్త చాట్" బటన్ ను ట్యాప్ చేసి, ఆపై వాట్సాప్ పరిచయాల కింద మీ పేరును ట్యాప్ చేయండి.టెక్స్ట్ ఫీల్డ్ లో నెంబరును పేస్ట్ చేసి, సెండ్ పై క్లిక్ చేయండి.ఆ వ్యక్తి వాట్సప్ లో ఉంటే వారితో చాట్ ప్రారంభించే ఆప్షన్ కనిపిస్తుంది.2: బ్రౌజర్ లో వాట్సాప్ లింక్ క్రియేట్ చేయండి:నంబర్ సేవ్ చేయకుండానే మెసేజ్ చేయడానికి బ్రౌజర్ ను కూడా ఉపయోగించవచ్చు.యడం సులభం అవుతుంది.ట్రూకాలర్ యాప్ ఓపెన్ చేసి ఫోన్ నెంబర్ సెర్చ్ చేయాలి.వాట్సప్ ఐకాన్ లోకి స్క్రోల్ చేసి ట్యాప్ చేయండి.ఈ యాప్ వాట్సాప్ చాట్ విండో ఓపెన్ చేసి మెసేజ్ పంపేందుకు వీలు కల్పిస్తుంది.4: గూగుల్ అసిస్టెంట్ ఉపయోగించిగూగుల్ అసిస్టెంట్ ద్వారా సేవ్ చేయకపోయినా ఏ నంబర్ కైనా సందేశాలు పంపవచ్చు.గూగుల్ అసిస్టెంట్ ని యాక్టివేట్ చేసి నంబర్ కు వాట్సాప్ సందేశం పంపండి" అని చెప్పండి.గూగుల్ అసిస్టెంట్ మీ మెసేజ్ టెక్స్ట్ అడుగుతుంది. మీ సందేశాన్ని డిక్టేట్ చేయండి.గూగుల్ అసిస్టెంట్ ఆటోమేటిక్ గా మెసేజ్ పంపుతుంది.5: సిరి షార్ట్ కట్స్ ఐఫోన్ వినియోగదారులు నంబర్ సేవ్ చేయకుండా వాట్సాప్ సందేశాలను పంపడానికి సిరి షార్ట్ కట్ లను ఉపయోగించవచ్చు.సిరి షార్ట్ కట్స్ యాప్ ను ఓపెన్ చేసి సెట్టింగ్స్ లో "నమ్మదగిన షార్ట్ కట్ లను అనుమతించు" పై ట్యాప్ చేయండి."వాట్సాప్ టు నాన్ కాంటాక్ట్" షార్ట్ కట్ డౌన్ లోడ్ చేసుకోండి.ఆ తరువాత, షార్ట్ కట్ లను తెరిచి, షార్ట్ కట్ ఎంచుకోండి మరియు ఫోన్ నంబర్ ను నమోదు చేయండి.వాట్సాప్ చాట్ విండోకు వెళ్లి మెసేజ్ పంపించండి.ఈ పద్ధతులు మీ కాంటాక్ట్స్ జాబితాను గందరగోళం చేయకుండా వాట్సాం సందేశాలను పంపడానికి శీఘ్ర మార్గాలను అందిస్తాయి.



# కోటికి అమ్ముడుపోయిన కుర్రాడు.. ఒక్క పరుగుకే ఔటయ్యాడు



**దుబాయ్:** అండర్-19 ఆసియా కప్‌లో.. ఇండియన్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ మరీ చీప్‌గా ఔటయ్యాడు. పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఒక్క పరుగు మాత్రమే స్కోరు చేసి నిష్క్రమించాడు. వారం క్రితమే 13 ఏళ్ల వైభవ్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలికిన విషయం తెలిసిందే. ఆ కుర్రాడిని రాజస్థాన్ రాయల్స్ జట్టు రూ.1.1 కోటి పెట్టి కొన్నది. పాక్‌తో మ్యాచ్‌లో 9 బంతులు ఎదుర్కొన్న సూర్యవంశీ.. క్రీజ్‌లో నిలదొక్కులేకపోయాడు. క్రీజ్‌లో ఉన్నంతసేపు అతను ఈజీగా ఫీలవ్వలేదు. పాక్ స్పీడ్ బౌలర్ అలీ రాజా బౌలింగ్‌లో క్యాచ్ అవుటయ్యాడు.తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో 281 రన్స్ స్కోర్ చేసింది. షాజైబ్ ఖాన్ 159 రన్స్ చేశాడు. ప్రస్తుతం ఇండియా జట్టు 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 40 రన్స్ చేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నందమూరి నాలుగో తరం.. ఎన్టీఆర్ హీరోయిన్‌ను పరిచయం చేసిన వైవీఎస్ చౌదరి




నందమూరి ఫ్యామిలీ నుంచి తెలుగు ఇండస్ట్రీలోకి నాలుగో తరం ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు నందమూరి తారకరామారావ వైవీఎస్ చౌదరి హీరోగా పరిచయం చేయబోతున్నాడు. 'న్యూ టాలెంట్ రోర్స్' బ్యానర్‌పై వైవీఎస్ చౌదరి సతీమణి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఆస్కార్ విజేతలు కీరవాణి సంగీతం, చంద్రబోస్ సాహిత్యాన్ని అందించబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి నందమూరి తారకరామారావు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా హీరోయిన్‌ను కూడా పరిచయం చేసింది చిత్రబృందం.ఈ మూవీలో ఎన్టీఆర్ సరసన.. చేశారు మేకర్స్.

# ఫ్యామిలీతో చూడాలంటే రూ.1500.. 'పుష్ప' టికెట్ ధరలు చూస్తే దిమ్మతిరగాల్సిందే

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్' టికెట్ ధరల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. డిసెంబర్ 04 రాత్రి నుంచి బెనిఫిట్ షోలకు అనుమతినిచ్చిన ప్రభుత్వం వీటి ధరను రూ.800గా ఖరారు చేసింది. ఇక పెంచిన రేట్లను బట్టి బెన్‌ఫిట్ షో రేట్లను చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.1121గా.. మల్టీప్లెక్స్‌లో రూ.1239 గా ఉండనున్నాయి. అయితే సినిమా విడుదల అనంతరం డిసెంబర్ 5 నుంచి నుంచి 23 వరకు సాధరణ రేట్లను పెంచుకునేందుకు అనుమతినిచ్చింది.ఇక పెరిగిన రేట్లను బట్టి టికెట్ ధరలను చూసుకుంటే.. ఈ సినిమా




విడుదలయిన నాలుగు రోజుల పాటు (డిసెంబర్ 05 నుంచి 08 వరకు) సింగిల్ స్క్రీన్‌లో రూ.354 గా ఉండబోతుండగా.. మల్టీప్లెక్స్‌లో దీని టికెట్ ధర రూ.531గా నిర్ణయించారు. ఇక నాలుగు రోజుల తర్వాత డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.300గా.. మల్టీ ప్లెక్స్‌లో రూ.472 ఉండనుంది. అలాగే డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.200.. మల్టీప్లెక్స్‌లో రూ.354గా నిర్ణయించారు. దీంతో ఈ సినిమా టికెట్ రేట్లు దాదాపు 20 రోజులకి కానీ తగ్గేలా లేవు.అయితే మొదటి నాలుగు రోజులు ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సినిమాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో అనుకుంటున్నాయి.

# సినిమా అవకాశాలు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా

## రాజేంద్రప్రసాద్

తన కెరీర్ ఆరంభంలో అవకాశాలు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. కూతురు చనిపోయిన అనంతరం చాలారోజులుగా సినిమాలకు మీడియాకు దూరంగా ఉంటున్న నటకిరిటి తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎన్నో కష్టాలను అనుభవించానని తెలిపారు. చేతిలో డబ్బుల్లేక దాదాపు మూడు నెలలు అన్నం కూడా తినలేదని తెలిపారు.తాను ఇంజినీరింగ్ పూర్తి చేసిన వెంటనే సినిమాల్లోకి వెళదాం అనుకున్నాను. అయితే మా నాన్న స్కూల్ టీచర్. చాలా స్ట్రిక్ట్ గా ఉండేవాడు. నేను సినిమాల్లోకి వెళతాను ఫిలిం కాలేజ్‌లో జాయిన్ అవుతాను అని ఆయనకు చెప్పినప్పుడు ఆయన నా మీద ఇంట్రెస్ట్ చూపించకపోగా.. అసహనం వ్యక్తం చేశాడు. అయిన పట్టుబట్టాను. ఇక నేను వెళ్లేముందు మా నాన్న ఒక్కటే చెప్పాడు. మా ఇష్టానికి నిన్ను




చదివించాం. మేము చదివించినందుకు ఇంజినీరింగ్ ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యి అది పక్కన పెట్టి. ఇప్పుడు నీ ఇష్టానికి వెళ్తున్నావు. అయితే అక్కడ సక్సెస్ ఫెయిల్యూర్ అనేది నీకు సంబంధించినది. సినిమాల్లో నువ్వు ఫెయిల్ అయితే ఇంటికి రావద్దని అన్నారు. ఆ తర్వాత తాను మద్రాస్ వచ్చి ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లో చేరానని గోల్డ్ మెడల్ సాధించానని తెలిపారు.అయితే ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ లో గోల్డ్ మెడల్ వచ్చినా కూడా తనకు సినిమా అవకాశాలు మాత్రం రాలేదని చెప్పారు. దీంతో ఇంటికి తిరిగి వెళ్తే రావద్దన్నాను కదా ఎందుకు వచ్చావని నాన్న అన్నారుఆ మాటతో వెంటనే మద్రాస్‌కు వచ్చానని తెలిపారు. మద్రాస్‌కి అయితే వచ్చాను కానీ ఏం చేయాలో తెలిదు. జేబులో చిల్లిగవ్వ లేదు. నెల రోజుల వరకు తిండి లేదు. ఇక సుసైడ్ చేసుకొని చనిపోదాం అనుకున్నాను. నా దగ్గర ఉన్న చిల్లరతో మందు డబ్బా కూడా కొన్నాను. అయితే నన్ను మద్రాస్‌లో ఆదుకున్న అందరిని కలిసి రావాలని చిన్న కోరిక పుట్టింది. దీంతో వారిని కలవడానికి వెళ్లాను. ఇందులో సీనియర్ ఎన్టీఆర్ కూడా ఉన్నారు. ఆయన నన్ను చూసి ఏమైంది అన్నాడు. ఏం లేదు సార్ అన్నాను. తర్వాత తిరిగి తిరిగి చివరికి పుండరీకాక్షయ్య ఆఫీసుకు వచ్చాను.ఆయన ఆఫీస్‌కు వచ్చేటప్పటికి లోపల ఏదో గొడవ జరుగుతుంది. మెలుకొలుపు అనే సినిమాకు సంబంధించి గొడవ జరుగుతుంది. చచ్చిపోయేముందు ఇదేం గోలరా బాబు అనుకొని గంట కుర్చున్నాను. కళ్లు తిరిగి పడిపోయేలా ఉన్నాను. ఆ టైంలో పుండరీకాక్షయ్య బయటకు వచ్చారు. బయటకు వచ్చిన ఆయన నన్ను చూసి ప్రసాద్ ఇక్కడ ఏం చేస్తున్నావు అంటూ ఏమీ చెప్పకుండా డబ్బింగ్ థియేటర్‌కు తీసుకువెళ్లారు.

## విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి

# వరుణ్ తేజ్ 'మట్కా'

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం




పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బర్మా నుంచి వైజాగ్‌కు శరణార్థిగా వస్తాడు వాసు (వరుణ్ తేజ్). ఓ హత్య చేసి చిన్నతనంలోనే జైలుకు వెళ్తాడు.

## అఫీషియల్.. రామ్ చరణ్ సినిమాలో 'మీర్జాపూర్' మున్నా భయ్యా




గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది.అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్యా పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేందు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.

## ఓటీటీలోకి శివ కార్తికేయన్ 'అమరన్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో రాబట్టింది.

# మూవీ లవర్స్‌కు అలర్ట్.. 'పుష్ప 2 ది రూల్' అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్

డిసెంబర్ 05న విడుదలయ్యే పుష్ప 2 ది రూల్ సినిమా కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా బుకింగ్స్ ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడు బుక్ చేద్దామా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదరుచూస్తున్నారు. ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. రికార్డు స్థాయిలో టికెట్స్ బుక్ అవుతున్నాయి. తాజాగా ఇండియాలో కూడా ఈ సినిమా బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. ఉదయమే నార్త్ బెల్ట్‌లో బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. తెలంగాణకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్‌ను సాయంత్రం 4.56 గంటలకు ప్రారంభించారు. ప్రస్తుతం, పేటియం, బుక్ మై షోలతో పాటు, జోమాటోకి చెందిన డిస్ట్రిక్ట్ యాప్‌లో పుష్ప అడ్వాన్స్ బుకింగ్



ఓపెన్ అయ్యాయి.మరోవైపు ఈ సినిమా టికెట్ల రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్‌లలో, మల్టీప్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది. డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది.

# ఇందులోకి నా భార్యను లాగొద్దు.. మీడియాకు రాజ్ కుంద్రా విజ్ఞప్తి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సోదాల వార్తలపై రాజ్ కుంద్రా స్పందించారు. కేసుకు సంబంధించి విచారణ జరుగుతోందని.. అందుకు తాను పూర్తిగా సహకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో మీడియాకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. సంబంధం లేని విషయాల్లో తన భార్య శిల్పా శెట్టి పేరును పదేపదే వాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.ఎంతటి సంచలనాత్మకమైనా కేసుల్లో అయినా.. అంతిమ విజయం న్యాయానిదే. నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ సాగుతోంది. దర్యాప్తునకు నేను పూర్తిగా సహకరిస్తున్నాను. సంబంధంలేని అంశాల్లోకి నా భార్య పేరును లాగుతున్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. మీడియాకు ఇదే నా విజ్ఞప్తి.. మా వ్యక్తిగత గోప్యతను



గౌరవించండి' అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు ఈ కేసు అంశంలో శిల్పా శెట్టిని లాగడంపై ఆమె తరపు లాయర్ కూడా స్పందించారు. శిల్పాకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు అగౌరవపరిచే విధంగా ఫొటోలు, వీడియోలు ఉపయోగించకూడదని మీడియాకు హెచ్చరించారు. ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు.అయితే భారతీయ చట్టాల నుంచి తప్పించుకునేందుకు ఆ అశ్లీల చిత్రాలను అప్‌లోడ్ చేస్తారు.

## ఆఖరి అధ్యాయం మొదలు.. 'హరిహర వీరమల్లు' షూటింగ్‌లో జాయిన్ అయిన పవన్ కల్యాణ్



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861